జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | శుక్రవారం 20 ఫిబ్రవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 29 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

## లడ్డూ ప్రసాదం అపచారం నుంచి దృష్టి మళ్లించేందుకే కొత్త డ్రామాలు

జగన్ రెడ్డి గారూ... బడ్జెట్ గురించి, విమానాల గురించి మీరు మాట్లాడడమా?

అబద్ధాలకు జగన్ బ్రాండ్ అంబాసిడర్ అని అచ్చెన్నాయుడు విమర్శ

ఆయన మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని ఎద్దేవా

అంకెల గారడీతో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది జగన్ కాదా అని ప్రశ్న

అసెంబ్లీకి రాకుండా మీడియా ముందు ఏడవడం మానుకోవాలని హితవు



**అమరావతి**

ప్రతిపక్ష నేత, వైసీపీ అధినేత జగన్ నిర్వహించిన మీడియా సమావేశంపై అధికార కూటమి నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ మాటలు 'దెయ్యాలు వేదాలు వల్లించినట్లు' ఉన్నాయని, అబద్ధాలకు ఆయనే బ్రాండ్ అంబాసిడర్ అని మంత్రి అచ్చెన్నాయుడు ఘాటుగా విమర్శించారు. బడ్జెట్, విమాన ప్రయాణాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్ తాడేపల్లి ప్యాలెస్ దాటి బయటకు రాని సంగతి, తన సొంత పనుల కోసం ప్రజాధనాన్ని విమానాలకు దుర్వినియోగం చేసిన సంగతి రాష్ట్ర ప్రజలకు తెలుసని - మిగతా3లో



## బ్లాక్ బాక్స్ కాదు గ్లాస్ బాక్స్ విధానం కావాలి

- ఏఐ వినియోగానికి మోదీ 3సూచనలు
- ఏఐ నైతిక వినియోగానికి సమగ్ర రోడ్ మ్యాప్‌ను రూపొందించాల్సిన అవసరం ఉందన్న మోదీ
- మానవ విలువలు, సరైన మార్గదర్శకత్వం లేకుండా సాంకేతికతను ఉపయోగిస్తే అది స్వీయ విధ్వంసకరంగా మారవచ్చు
- డేటా సార్వభౌమత్వాన్ని గౌరవించడం సహా పారదర్శక భద్రతా నియమాలను రూపొందించాలి

# ఒక్క ఓటు వంద లాభాలు

- 'వైఎస్సార్సీపీ నెవర్ ఎగైన్- కూటమి వన్స్ ఎగైన్'
- ఆర్థిక మంత్రి పయ్యావుల
- అధికారమనేది మాకు ఒక సాధనం మాత్రమే
- ప్రజలకు మంచి జరగాలన్నదే మా లక్ష్యమన్న మంత్రి పయ్యావుల
- 2026-27 బడ్జెట్ పై మూడు రోజుల పాటు జరిగిన చర్చకు చివరగా పయ్యావుల కేశవ్ సమాధానం



**అమరావతి**

'వైఎస్సార్సీపీ నెవ్వర్ ఎగైన్, కూటమి వన్స్ ఎగైన్' అంటూ ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ 2026-27 బడ్జెట్‌పై చర్చకు సమాధానంగా అసెంబ్లీలో ప్రసంగించారు. 'ఒక్క ఓటు - వంద లాభాలు' అంటూ కూటమి ప్రభుత్వం చేసిన పనులను తన సమాధానంలో ప్రస్తావించారు. రాయలసీమ పై ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న చొరవతో పరిశ్రమల్లోనే కాకుండా పొలాల్లో కూడా పెట్టుబడులు పెడుతున్నారని వివరించారు. వైఎస్సార్సీపీ నాయకులను నయా నాజీలతో పోలుస్తూ ఆ తరహాలోనే గత పాలకులు రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారని ధ్వజమెత్తారు. రాష్ట్రానికి వైఎస్సార్సీపీ హానికరం అనే ప్రమాదకర హెచ్చరిక నిరంతరం ఇస్తూనే ఉండాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. 2026-27 ఆర్థిక - మిగతా3లో



## 'ఏఐ రంగంలో భారత్ కీలక పాత్ర'

- సమ్మిట్‌లో యూఎన్ చీఫ్, టెక్ దిగ్గజాల ప్రసంగం
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో పాల్గొన్న యూఎన్ చీఫ్ గుటెర్రెస్, టెక్ దిగ్గజాలు
- ఈ క్రమంలో ఏఐ రంగంలో భారత్ పాత్రపై ఆసక్తికర వ్యాఖ్యలు




## ఎస్ఐఆర్‌కు సన్నాహకాలు వీలైనంత త్వరగా పూర్తి చేయాలి

- 22రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈసీ సూచన
- బిహార్‌లో పూర్తైన ఎస్ఐఆర్ ప్రక్రియ
- మరో 9 రాష్ట్రాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్

## పాలు లేకుండా నెయ్యి తీసే టెక్నాలజీ తాడేపల్లి ప్యాలెస్‌లో ఉందేమో!

- జగన్‌పై మంత్రి అనిత సెటైర్
- టీటీడీ నెయ్యి సరఫరాపై జగన్ ఆరోపణలకు మంత్రి అనిత కౌంటర్
- హెరిటేజ్‌కు, ఇందాపూర్ కంపెనీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టీకరణ
- సాక్షి పేపర్, భారతీ సిమెంట్ ధరలు పెరిగిన విషయాన్ని గుర్తుచేసిన అనిత
- వైవీ సుబ్బారెడ్డి హయాంలోనే నెయ్యి కల్తీ జరిగిందని తీవ్ర ఆరోపణలు
- కల్తీని వదిలేసి హెరిటేజ్‌పై బురద జల్లడమేంటని జగన్‌పై ఫైర్



**అమరావతి**

తిరుమల తిరుపతి దేవస్థానానికి (టీటీడీ) నెయ్యి సరఫరా అంశంలో వైసీపీ అధినేత జగన్ ఇవాళ మీడియా సమావేశంలో చేసిన ఆరోపణలపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసలు సమస్య అయిన కల్తీని పక్కనపెట్టి, సంబంధం లేని హెరిటేజ్ సంస్థపై జగన్ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె, జగన్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. జగన్ ఆరోపిస్తున్నట్లుగా హెరిటేజ్‌కు, ఇందాపూర్ కంపెనీకి ఎలాంటి యాజమాన్య సంబంధం లేదని అనిత స్పష్టం చేశారు. ఇందాపూర్ అనేది బల్క్ మార్కెటింగ్ చేసే సంస్థ అని, అది చీజ్, పన్నీర్, టెట్రాప్యాక్ పాలు వంటి ఉత్పత్తులను తయారు చేసి హెరిటేజ్ వంటి కంపెనీలకు విక్రయిస్తుందని వివరించారు. హెరిటేజ్ సంస్థ నేరుగా వినియోగదారులకు మాత్రమే నెయ్యిని విక్రయిస్తుందని, ఎన్నడూ బల్క్‌గా ట్యాంకర్ల ద్వారా ఇతర కంపెనీలకు సరఫరా చేయలేదని తెలిపారు. - మిగతా3లో



## బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనే లక్ష్యం

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ఏక సభ్య కమిషన్ గా రాజీవ్ రంజన్ మిశ్రా నియామకం

కమిషన్ నియామకంపై సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు

**అమరావతి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. దీనిలో భాగంగానే మాజీ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏక సభ్య డెడికేటెడ్ కమిషన్ నియమించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 24 శాతానికే పరిమితం చేసిందన్నారు. దీనివల్ల బీసీలు ఎన్నో పదవులు కోల్పోయారన్నారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. దీనిలో భాగంగా దీనిలో భాగంగానే మాజీ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏక సభ్య డెడికేటెడ్ కమిషన్ నియమించిందన్నారు. ఈ కమిషన్ - మిగతా3లో



## ఉచిత పథకాల వల్ల రాష్ట్రాల అభివృద్ధికి విఘాతం

- ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- ఉపాధి అవకాశాల సృష్టిపై దృష్టి పెట్టాలని సూచన



## ఏఐను చూసి కొందరు భయపడుతున్నారు

- మేం అందులోనే భారత్ భవిష్యత్తును చూస్తున్నాం
- ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ప్రధాని మోదీ కీలకోపన్యాసం
- ఏఐ సదస్సును చూసి గ్లోబల్ సౌత్ గర్విస్తోందని వెల్లడి

# 'ఒక్క ఓటు-వంద లాభాలు'

-మొదటిపేజీ తరువాయి

సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై మూడు రోజుల పాటు జరిగిన చర్చకు చివరగా పయ్యావుల కేశవ్ తన సమాధానం ఇచ్చారు. ఇజ్రాయెల్ దేశస్థుల తరహాలో ప్రజలు కూడా మన రాష్ట్రం అనే భావనను పెంపొందించుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే మైనింగ్ శాఖలో 33 శాతం, ఎక్సైజ్ శాఖలో 24 శాతం ఆదాయం పెరిగిందని వివరించారు.

అధిక వడ్డీలతో తెచ్చిన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించేలా సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించారు. దాదాపు 2 వేల కోట్ల మేర వడ్డీలు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఏడాదికి రూ.2 వేల కోట్లు ఆదా అయితే చాలా పథకాలు సమర్థవంతంగా అమలు చేయవచ్చని తెలిపారు. గత ప్రభుత్వం గనులు, ఎక్సైజ్ ఆదాయం తాడేపల్లి ప్యాలెస్?కు వెళ్లిందని వైఎస్సార్సీపీపై పయ్యావుల విమర్శించారు.

**పులివెందుల నియోజకవర్గంలోని సమస్యలు**

పులివెందుల నియోజకవర్గంలోని సమస్యలను కూడా గత పాలకులు పట్టించుకోలేదని ఆర్థిక మంత్రి విమర్శించారు. సీఎం చంద్రబాబు నిర్వహిస్తున్న జిల్లాల వారీ సమీక్షల్లో భాగంగా పులివెందుల నియోజకవర్గంలోని పెండింగ్ సమస్యలు వెలుగులోకి వచ్చాయని ఆయన వివరించారు. మల్లెల గ్రామంలో వీజీూ్రాాదీజఔ= (ఘీుష్ట్రుఘ్ఝు జీఎశీఅఝు ౣాష్ట్రబశ్రీవ ూాఅన్రఙ్ఞతీఝు ౣాతీఝుఎవంఙ్ఞ దీఝుఎెఝుతీఎ జశ్రీఝుఎంవం ఔవశ్రీఙ్ఞఝుతీవ =వంఅఎవఙ్ఝుశ్రీ) +అతీశ్రీం ౣాఎష్ట్రశీశీశ్రీకు నిర్మాణం కోసం రూ.19.62 కోట్లు నిధులను పెండింగులో ఉన్నాయన్నారు.

బనానా ప్రాసెసింగ్ -- ప్యాకేజింగ్ హౌస్ నిర్మాణాన్ని గాలికి వదిలేశారని దానిని ప్రారంభించేందుకు అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకుంటోందని తెలిపారు. పులివెందుల మున్సిపాల్టీ పరిధిలో సమగ్ర నీటిసరఫరా పథకం నిర్మాణం పూర్తి చేయలేదని విమర్శించిన ఆర్థిక మంత్రి దీని బిల్లులను



కూడా పెండింగులో పెట్టిందని వెల్లడించారు. వేంపల్లి నుంచి గండి వరకు రోడ్ విస్తరణ, కాలేటి వాగు రిజర్వాయర్ పనులు వంటివి గత ప్రభుత్వ హాయంలో ఏ మాత్రం పట్టించుకోలేదని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు.

**దిల్లీ నుంచి వచ్చి పొలాలను కొంటున్నారు**

రాయలసీమ హార్టీ కల్చర్ హబ్‌కు ప్రకటించిన ప్రత్యేక పాకేజీ వల్ల దిల్లీ నుంచి వచ్చి కళ్యాణ దుర్గం నియోజకవర్గంలోని పొలాలను కొంటున్నారని దానిమ్మలు పండిస్తున్నారని వెల్లడించారు. చంద్రబాబు చొరవతో రాయలసీమ ఉత్పత్తులకు అరకు తరహాలో అంతర్జాతీయ బ్రాండింగ్ రాబోతోందంటూ సంతోషం వ్యక్తం చేశారు. రాయలసీమ ప్రాజెక్టులకు జగన్ మోహన్ రెడ్డి చేసిన ద్రోహాన్ని పయ్యావుల కేశవ్ వివరించారు. 102 రాయలసీమ ప్రాజెక్టులను ఒక్క సంతకంతో జగన్ రద్దు చేశారని ధ్వజమెత్తారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించడం లేదని నాడు కేంద్రానికి అప్పటి ఇరిగేషన్ స్పెషల్ సీఎస్?గా ఉన్న ఆదిత్యనాథ్ దాస్ స్పష్టం చేశారంటూ ఆ డాక్యుమెంట్లను మంత్రి సభలో ప్రవేశపెట్టారు.

గోబెల్స్ తరహాలో ప్రచారం చేయడానికి సాక్షి మీడియాను అడ్డం పెట్టుకుని నయా నాజీల తరహాలో వైఎస్సార్సీపీ తయారయ్యిందని మంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. బడ్జెట్ ప్రసంగంలో వైఎస్సార్సీపీ గురించి 16సార్లు, చంద్రబాబు గురించి 13సార్లు ప్రస్తావించారని సాక్షి రాసిందని, వాస్తవానికి చంద్రబాబు చేసిన మంచి పనుల గురించి ప్రతి పేజీలోనూ వైఎస్సార్సీపీ చేసిన ఘోరాలను ప్రతి పేరాలో ప్రస్తావించాలంటూ పయ్యావుల వ్యాఖ్యానించారు. కూటమి జరిపిన భూ కేటాయింపుల వల్ల కలిగిన లాభాలను వైఎస్సార్సీపీ, వైఎస్ హయాంలో జరిపిన భూ కేటాయింపులు కలిగిన నష్టాలను ఆయన ఏకరువు పెట్టారు.

**వైఎస్ హయాంలో ఒక్క కంపెనీ కూడా రాలేదు**

చంద్రబాబు హయాంలో భూములు కేటాయిస్తే కియా, ఇసుజు, అశోక్ లేలాండ్, హీరో కంపెనీ, టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ ఏఐ డేటా సెంటర్ వంటి సంస్థలు వచ్చాయని తెలిపారు. వైఎస్ హయాంలో ఇచ్చిన భూముల్లో ఒక్క కంపెనీ కూడా రాలేదని గుర్తు చేశారు. లేపాక్షి నాలెడ్జ్ హబ్, ఓ వ్యాన్ పిక్, ఓ బ్రాహ్మణి స్టీల్స్?కు భూములిచ్చినా ఒక్క ఎంఎస్ఎంఈ కూడా రాలేదని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు.

ఒక్క ఓటు – వంద లాభాలు అంటూ, అమరావతికి రూ.12 వేల కోట్లు, పోలవరానికి రూ.15 వేల కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు రూ.11 వేల కోట్లు, విశాఖకు గూగుల్ డేటా సెంటర్, విశాఖకు రైల్వే జోన్ సాధించామని కేశవ్ వివరించారు. ఒక్క ఓటు – రాయలసీమ హార్టీకల్చర్ హబ్, అమరావతికి క్వాంటం వ్యాలీ, విద్యుత్ ఛార్జీల తగ్గింపు, నేషనల్ హైవే ప్రాజెక్టులు, రైల్వే లైన్లు తీసుకువచ్చిందన్నారు. ఒక్క ఓటుతో ఆడబిడ్డలకు భద్రత, రాయలసీమకు హంద్రీ–నీవా కాల్వల ద్వారా కృష్ణా జలాలు తీసుకువచ్చాయన్నారు. ఒక్క ఓటు--రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, టీచర్ రిక్రూట్?మెంట్, పోలీస్ కానిస్టేబుళ్ల నియామకం, గుంతల్లేని రోడ్లు తీసుకువచ్చాయని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం గత 20 నెలల్లో చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆకట్టుకునేలా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రసంగం సాగింది.

# ఏపీలో వెల్త్ ఫండ్స్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. అప్పులు ఆంధ్రప్రదేశ్ అని పేరు తెచ్చుకున్న రాష్ట్రాన్ని సంపన్న ఆంధ్రప్రదేశ్‌గా మార్చడానికి ఒక భారీ ఆర్థిక ప్రయోగం మొదలైంది. అదే ఆంధ్రప్రదేశ్ వెల్త్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నట్టు 2026–27 బడ్జెట్ సమావేశాల్లో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రతిపాదించారు.ఓ నిధి ఏర్పాటుకు అధికారికంగా పచ్చజెండా ఊపారు. ఇది కేవలం ఒక ప్రభుత్వం సంస్థ కాదని, రాబోయే తరాల భవిష్యత్‌ను బంగారు మయం చేసే ఆర్థిక యంత్రమని ప్రభుత్వం చెబుతోంది. మనం ఇంట్లో ఉన్న అదనపు డబ్బును లేదా బంగారాన్ని ఎలాగైతే బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తామో లేదా భూమిని కొని దాని మీద వచ్చే ఆదాయంతో మరిన్ని ఆస్తులు కొనే ప్రయత్నం చేస్తామో ప్రభుత్వం అలాంటి ప్రయత్నమే చేస్తుంది. ప్రభుత్వం దగ్గర ఉన్న కొన్ని ఆస్తులను కేవలం ఖాళీగా ఉంచకుండా వాటిని ఆదాయం ఇచ్చే వనరులుగా మార్చుకుంటుంది. వాటిని ఈ వెల్త్‌ఫండ్స్‌లో జమ చేస్తుంది. ప్రపంచంలో నార్వే, సింగపూర్ వంటి దేశాలు ఇలాంటి సోవర్నిటీ వెల్త్ ఫండ్ ఏర్పాటు చేసి నేడు ప్రపంచంలోనే అత్యంత ధనవంత దేశాలుగా ఎదిగాయి. భారత్ దేశంలో ఒక రాష్ట్ర స్థాయిలో ఇలాంటి ప్రయోగం జరగడం ఇదే మొదటిసారి.2024లో చంద్రబాబు అధికారంలోకి వచ్చే నాటికి ఆర్థిక పరిస్థితి చాలా దారుణంగా ఉంది. రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ వంటి ఆదాయం వచ్చే నగరం లేకపోవడంతో అప్పులు పెరిగిపోయాయి. ప్రస్తుతం ఆ అప్పులు 12 నుంచి 1 లక్ష కోట్లు వరకు ఉన్నాయి. ప్రతి సంవత్సరం ఏపీ కడుతున్న వడ్డీలే యాభై వేల కోట్లకుపైగా ఉంటోంది. కేవలం ప్రజల మీద పన్నులు వేయడం ద్వారా లేదా మళ్లీ అప్పులు చేయడం ద్వారా ఈ పరిస్థితి మార్చలేమని ప్రభుత్వం గుర్తించింది. అందుకే సంపద సృష్టి అనే మంత్రాన్ని జపిస్తోంది. ప్రభుత్వం వద్ద ఉన్న వనరులను తెలివిగా వాడుకొని ఆస్తులను అమ్మకుండానే ఆదాయం సంపాదించడం ఏకైక మార్గమని వెల్త్ ఫండ్‌ను తెరపైకి తెచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు 2047 నాటికి అంటే భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు నిండే నాటికి ఏపీని అగ్ర రాష్ట్రాల జాబితాలో చూడాలని అనుకుంటున్నారు. అందుకు తగ్గట్టుగానే ఈ ఫండ్‌ను క్రియేట్ చేస్తున్నారు. దీని వల్ల ప్రతి ఆంధ్రప్రదేశ్‌లో ఉండే వ్యక్తి ఆదాయం జాతీయ సగటు కంటే మూడు రెట్లు పెరుగుతుందని చెబుతున్నారు.



పేదరికాన్ని జీరోకు వస్తుందని లెక్కలు వేస్తున్నారు. అమరావతి, పోలవరం వంటి మెగా ప్రాజెక్టులకు నిధుల కొరత కూడా ఉండబోదని వివరిస్తున్నారు. డబ్బులు లేని రాష్ట్రంలో ఈ ఫండ్‌లో డబ్బులు ఎలా పెడుతుందని అనుమానం చాలా మందికి ఉంటుంది. ఇక్కడే అసలైన ట్విస్ట్ ఉంది. ప్రభుత్వం ఈ నిధిలో నగదు కంటే ఎక్కువగా ఆస్తులను పెట్టుబడిగా పెట్టనుంది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ చేతిలో మూడు నుంచి నాలుగు లక్షల ఎకరాల భూమి ఉంది. దీని విలువ మార్కెట్‌లో పది నుంచి 15 లక్షల కోట్లు ఉంటుంది. ఈ భూములను డెవలప్ చేసి లీజుకు ఇస్తే ఆదాయం వస్తుంది. ఏపీఎస్ఆర్టీసీ, జెన్కో వంటి సంస్థల్లో ఉన్న వాటాలను తెలివిగా వాడుకోవాలని చూస్తోంది. సముద్ర తీరంలోని ఇసుక, ఆయిల్, గ్యాస్ నిక్షేపాల నుంచే ఆదాయాన్ని ఫండ్‌కు తరలిస్తారు. విదేశాల్లో ఉన్న తెలుగువారు, రాష్ట్రంలో ఉన్న వ్యాపారవేత్తలు ఇతర ఉన్నత వర్గాలు దీనికి ఫండ్ ఇచ్చేలా ప్రోత్సహిస్తారు. ఇప్పటికే దీనికి ప్రారంభ పెట్టుబడిగా 100 కోట్లు ఈ బడ్జెట్‌లో ప్రభుత్వ కేటాయించింది. నార్వే దగ్గర ఆయిల్ ద్వారా వచ్చిన డబ్బుతో ఒక ఫండ్ ఏర్పాటు చేశారు. ఈ రోజు ఆ ఫండ్ విలువ సుమారు .1.7 ట్రిలియన్‌లు అంటే 140లక్షల కోట్లు. నార్వేలో ప్రతి పౌరుడి పేరు మీద కొన్ని కోట్ల రూపాయలు సంపద ఉంది. అక్కడ ప్రజలు ఉచిత విద్య, వైద్యం ఈ ఫండ్ ద్వారానే అందుతుంది. 1974లో సింగపూర్ ప్రభుత్వం తన కంపెనీలను నిర్వహించడానికి టెమాసెక్ అనే సంస్థను పెట్టింది. చంద్రబాబు ఈ మోడల్‌ను చాలా ఇష్టపడతారు. సింగపూర్ ఎయిర్‌లైన్స్, డీబీఎస్ బ్యాంకు వంటివన్నీ ఈ ఫండ్ లాభాలతోనే నడుస్తున్నాయి. అందుకే సింగపూర్ వెళ్లినప్పుడు అక్కడి నిపుణులతో చర్చిస్తారు. ఆంధ్రప్రదేశ్ వెల్త్ ఫండ్ ఏర్పాటుతో సామాన్యుడికి ఎలాంటి ప్రయోజనం ఉంటుందనే అనుమానం చాలా మందిలో ఉంటుంది. అయితే ప్రభుత్వం తన ఆస్తుల ద్వారా ఆదాయం సంపాదిస్తే, సామాన్యుడిపై పన్నుల భారం తగ్గుతుంది. వెల్త్ ఫండ్ ద్వారా ఇండస్ట్రీయల్ పార్కులు, టెక్ పార్కులు వస్తే ఉద్యోగాలు లభిస్తాయి. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, స్కూళ్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం అప్పు చేయకుండానే ఈ ఫండ్ లాభాల నుంచి ఖర్చు చేస్తుంది. భవిష్యత్‌లో ఈ ఫండ్ చ్చే లాభాల నుంచే ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందివచ్చు. వెల్త్‌ఫండ్ అనేది ఒక సూపర్ కంపెనీలా ఉంటుంది. దీనిలో మొదటిగా ప్రభుత్వం తన భూములను, ఇతర వనరులను మ్యాపింగ్ చేస్తుంది. ఆ తర్వాత ఆ భూమిలో ఏం చేస్తే లాభమో చూస్తారు. అంటే ఒక ప్రాంతంలో పాడైపోయిన ప్రభుత్వం భవనం ఉంటే, అందులో కార్యకలాపాలు జరగపోతే దాన్ని పడగొట్టి పెద్ద షాపింగ్ మాల్‌కో, ఐటీ ఆఫీస్‌కో అద్దెకు ఇస్తారు. దీని వల్ల ప్రభుత్వం వద్దే భూమి ఉంటుంది. కానీ అద్దె మాత్రం ఈ ఫండ్‌లో జమ అవుతుంది. ఇదే అసె? మానిటైజేషన్ అంటారు. ప్రభుత్వ భూములు ప్రైవేటు వాళ్లకు దారాదత్తం చేస్తారనే అపవాదు ప్రభుత్వానికి వస్తుంది. ప్రజలకు అర్థం కాకుంటే అధికార పార్టీకి ప్రమాదం. ప్రభుత్వ భూములు అమ్మడం కాదు వాటిని అద్దెకు ఇవ్వడం ద్వారా ఆదాయం వస్తుందనే భావన వారికి చేరవేయాలి. ప్రభుత్వం మారినప్పుడల్లా ఈ ఫండ్ పాలసీలు మారకుండా ఉండేందుకు గ్లోబల్ ఎక్స్‌పర్ట్స్‌తో ఒక స్వతంత్ర బోర్డు ఏర్పాటు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

# వల్లభనేని వంశీకి షాక్

**విజయవాడ :** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ రాజకీయ భవిష్యత్తు విషయంలో ఇప్పుడు ఆసక్తి నెలకొంది. 2019లో పార్టీ మారిన ఆయన.. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ విషయంలో అనుసరించిన వైఖరి ఇప్పుడు ఆయనకు ఇబ్బందులు తెచ్చిపెడుతుంది అనే మాట వాస్తవం. ఇక ప్రస్తుతం వైసీపీలో ఉన్న వల్లభనేని వంశీ మోహన్.. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారా లేదా అనే దానికి సంబంధించి స్పష్టత రావటం లేదు. జైలు నుంచి విడుదలైన తర్వాత, ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేసిన వంశీ, మళ్లీ వెనక్కు తగ్గినట్లుగానే కనబడుతోంది.అయితే గ్రామాల్లో ఆయనకు కొంత ఫాలోయింగ్ ఉండటంతో, వంశీ ప్రజల్లోకి వెళ్లాలని ఆ పార్టీ అధిష్టానం కూడా కోరుతున్నప్పటికీ వంశీ దూకుడు ప్రదర్శించడం లేదు. కేసులు భయం కారణంగా వంశీ వెనక్కు తగ్గుతున్నట్లుగా స్పష్టంగా అర్థం అవుతుంది. వచ్చే ఎన్నికల నాటికి గన్నవరం నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాలి అంటే.. కచ్చితంగా వంశీ ప్రజల్లోకి రావాలని, ఆ పార్టీ కార్యకర్తలు కూడా కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను తనకు అనుకూలంగా మార్చుకోవాల్సిన అవసరం కూడా వంశీ పై ఉంది.అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే పై వచ్చే ఆరోపణల విషయంలో, కూడా వంశీ కాస్త దూకుడు ప్రదర్శించాలని ఆ పార్టీ నాయకత్వం కోరుతోంది. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వంశీ బయటకు రావడానికి ఇష్టపడటం లేదు. దీనితో గన్నవరం నియోజకవర్గంలో, ఇన్చార్జిను మార్చాలనే ఆలోచనలో కూడా పార్టీ అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఇప్పటికే పూర్తిస్థాయిలో కసరత్తు కూడా చేశారని, అయితే ఒకరిద్దరి నేతలు అధినేత వైఎస్ జగన్ వద్ద నియోజకవర్గ పరిస్థితిని ప్రస్తావించడంతోనే వెనక్కు తగ్గినట్లుగా తెలుస్తోంది.వంశీ అరెస్టు విషయంలో గ్రామాల్లో కొంత సానుభూతి ఉంది అనే ప్రచారం కూడా ఉంది. దీనిని వంశీ వాడుకునే ప్రయత్నం కొంత చేసినప్పటికీ ఆ తర్వాత పరిస్థితులు సహకరించకపోవడంతో మళ్లీ సైలెంట్ అయిపోయారు. ఇక నియోజకవర్గంలో నాయకత్వాన్ని మారిస్తే, భవిష్యత్తులో సమస్యలు వచ్చే అవకాశం ఉందని అధిష్టానానికి ఇప్పటికే కొంతమంది చెప్పినట్లుగా వైసిపి వర్గాలు అంటున్నాయి. అందుకే వంశీ విషయంలో అధిష్టానం ఏ నిర్ణయం తీసుకోలేని పరిస్థితిలో ఉందని సమాచారం.

## పాలు లేకుండా నెయ్యి తీసే టెక్నాలజీ తాడేపల్లి ప్యాలెస్‌లో ఉందేమో!

-మొదటిపేజీ తరువాయి

"హెరిటేజ్ నుంచి ఇందాపూర్‌కు నెయ్యి వెళ్లి, అక్కడి నుంచి టీటీడీకి వస్తుందని చెప్పడానికి కనీసం బుర్ర పనిచేస్తుందా?" అని ఆమె ఎద్దేవా చేశారు. హెరిటేజ్ సంస్థ తన సిద్ధాంతాల ప్రకారం దేవాలయాలకు బల్క్‌గా సరఫరా చేయదని, ఈ విషయం చిన్నపిల్లవాడిని అడిగినా చెబుతాడని అన్నారు.

**ధరల పెరుగుదలపై చిన్న లాజిక్ మిస్సయ్యారు**

2015లో రూ.280 ఉన్న నెయ్యి ధర, 2026 నాటికి రూ.650కి ఎందుకు పెరిగిందని జగన్ ప్రశ్నించడాన్ని అనిత తప్పుబట్టారు. కాలంతో పాటు ధరలు పెరగడం సహజమని, ఈ చిన్న లాజిక్‌ను జగన్ ఎలా విస్మరించారని ఆమె ప్రశ్నించారు. "మీరు సాక్షి పేపర్ ప్రారంభించినప్పుడు దాని ధర రూ.2, ఇప్పుడు రూ.6.50. భారతీ సిమెంట్ బస్తా ధర రూ.250 నుంచి రూ.450కి పెరిగింది. 2015లో రూ.19 ఉన్న పాల ప్యాకెట్ ఇప్పుడు రూ.40కి చేరింది. పాల ధర పెరిగితే నెయ్యి ధర పెరగదా? బహుశా పాలు లేకుండానే నెయ్యి తయారుచేసే టెక్నాలజీ మీ తాడేపల్లి ప్యాలెస్‌లో ఉందేమో" అని ఆమె వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కర్ణాటకలో పాల ధరలు అధికంగా ఉండటం వల్లే నందిని డైరీ టీటీడీకి రూ.700కు నెయ్యి సరఫరా చేసిందని, ఆ విషయం గురించి జగన్ ఎందుకు మాట్లాడరని నిలదీశారు.

**అసలు దొంగ మీ బాబాయే**

అసలు సమస్య అయిన నెయ్యి కల్తీ గురించి మాట్లాడకుండా, జగన్ సంబంధం లేని హెరిటేజ్ అంశాన్ని తెరపైకి తెస్తున్నారని అనిత ఆరోపించారు. నెయ్యి కల్తీ జగన్ ప్రభుత్వ హయాంలో, ఆయన బాబాయి వైవీ సుబ్బారెడ్డి టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడే జరిగిందని అనిత తీవ్ర ఆరోపణలు చేశారు. "నెయ్యిలో రసాయనాలు కలిశాయని సిట్, ఎన్డీబీ రిపోర్టులు స్పష్టంగా తేల్చాయి. కల్తీ జరిగిందని నిర్ధారణ అయ్యాక కూడా అప్పటి మీ ప్రభుత్వం ఆ కంపెనీ టెండర్‌ను ఎందుకు రద్దు చేయలేదు? ఎందుకు ఆ సంస్థను బ్లాక్‌లిస్టులో పెట్టలేదు?" అని ఆమె సూటిగా ప్రశ్నించారు. కల్తీ జరిగిందని చార్జ్‌షీట్‌లో ఉన్నా, మీ బాబాయి స్వయంగా అంగీకరించినా దాని గురించి మాట్లాడకుండా, ముక్కు ఎక్కడ ఉందంటే చుట్టూ తిప్పి చూపినట్లు హెరిటేజ్ గురించి ఎందుకు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

**టెండర్ నిబంధనలు మార్చిందెవరు?**

కేవలం తమకు నచ్చిన కంపెనీలకు లబ్ధి చేకూర్చేందుకే జగన్ ప్రభుత్వం టెండర్ నిబంధనలను నీరుగార్చిందని అనిత ఆరోపించారు. "ఒక చుక్క పాలు కూడా సేకరించని కంపెనీలు కూడా నెయ్యి సరఫరా చేసేలా నిబంధనలను మార్చారు. రూ.250 కోట్ల టర్నోవర్‌ను రూ.150 కోట్లకు తగ్గించారు. ఇవన్నీ ఎవరికోసం చేశారు? కల్తీపై చర్చకు మేము సిద్ధం. ఆధారాలు చూపించమన్నందుకే ప్రజలకు ఈ వాస్తవాలు వివరిస్తున్నాం. దమ్ముంటే కల్తీ గురించి మాట్లాడండి" అని జగన్‌కు ఆమె సవాల్ విసిరారు.

## లడ్డూ ప్రసాదం అపచారం నుంచి దృష్టి మళ్లించేందుకే కొత్త డ్రామాలు

-మొదటిపేజీ తరువాయి

గుర్తుచేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, పెట్టుబడులను ఆకర్షించడం కోసం తాము చేస్తున్న పర్యటనలను 'జల్సాలు'గా అభివర్ణించడం ఆయన ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో గారడీ లెక్కలతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి, ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసింది జగన్ కాదా? అని ప్రశ్నించారు. ఇప్పుడు తాము పారదర్శకంగా ముందుకెళుతుంటే, తప్పుడు లెక్కలతో ప్రజలను మళ్లీ మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'బటన్ నొక్కడం' పేరుతో ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో ప్రజల ముక్కు పిండి వసూలు చేసే రకం తమది కాదని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రతి పైసా నేరుగా పేదవాడికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తిరుమల లడ్డూ ప్రసాదం టెండర్ల విషయంలో జరిగిన అపచారంపై సమాధానం చెప్పలేక, ప్రజల దృష్టిని మరల్చడానికే జగన్ కొత్త డ్రామాలకు తెరలేపారని విమర్శించారు. 11 సీట్లకు పరిమితమైనా ఆయనలో అహంకారం కొంచెం కూడా తగ్గలేదని, అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించే ధైర్యం లేక మీడియా ముందు సాకులు చెబుతూ ఏడవడం మానుకోవాలని హితవు పలికారు. ప్రజలు తమ తీర్పుతో ఎవరి స్థానం ఎక్కడో చూపించారని, ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని అచ్చెన్నాయుడు సూచించారు.

## బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

ఇచ్చే నివేదిక ఆధారంగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నామన్నారు. నా బీసీలు అంటూ వెనుకబడిన కులాలకు వైసీపీ ప్రభుత్వం తీవ్ర ద్రోహం చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి కోత విధించి, సమాజంలో సగభాగమైన వెనుకబడి వర్గాల వారిని రాజ్యాధికారానికి దూరం చేశారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఆది నుంచి బీసీల పక్షపాతి అని తెలిపారు. బీసీలకు జరిగిన ద్రోహాన్ని గుర్తించి, అధికారంలోకి రాగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు 34 శాతం రిజర్వేషన్లు అందజేస్తామని అప్పట్లో హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కోసం రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏక సభ్య డెడికేటెడ్ కమిషన్ ను నియమించారన్నారు.

రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ తో బీసీలకు మేలు

ఏపీలో ఎస్సీ వర్గీకరణంపై నియమించిన ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా విజయవంతమైన పాత్ర పోషించిందని మంత్రి సవిత తెలిపారు. రాజీవ్ రంజాన్ మిశ్రా సమర్థత గుర్తించిన సీఎం చంద్రబాబునాయుడు... ఆయన నేతృత్వంలో డెడికేటెట్ కమిషన్ ఏర్పాటు చేశారన్నారు. ఈ కమిషన్ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు మేలు చేసేలా నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. రాజీవ్ రంజన్ మిశ్రా ఏక సభ్య డెడికేటెడ్ కమిషన్ నియమించినందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. డెడికేటెట్ కమిషన్ నియామకంపై బీసీ సంఘాలు సైతం హర్షం వ్యక్తంచేశాయి. సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కు, మంత్రులు లోకేశ్, సవితకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మూడు ప్రాంతాల్లో 3 ఎకనామిక్ రీజియన్స్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం భారీ ప్రణాళికను సిద్ధం చేసింది. బడ్జెట్ లో తాజాగా కీలక ప్రతిపాదనలు చేశారు. ప్రాంతాల మధ్య అసమానతలు తొలగించి, అన్ని జిల్లాల్లో సమాన వృద్ధిని సాధించడమే ఈ భారీ వ్యూహం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం.మంత్రి పయ్యావుల కేశవ్ తన బడ్జెట్ ప్రసంగంలో.. విజన్ స్వర్ణాంధ్ర 2047 అమలు కోసం ప్రాంతీయ ఆకాంక్షలను నెరవేర్చేందుకు, సమ్మిళిత అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం ప్రాంతీయ అభివృద్ధి విధానాన్ని అనుసరిస్తోందని చెప్పారు. ఇందులో భాగంగా విశాఖపట్టణం, అమరావతి, తిరుపతి రీజియన్లను రాష్ట్రానికి కీలకమైన గ్రోత్ ఇంజిన్లుగా గుర్తించిందని చెప్పారు. నీతి ఆయోగ్‌తో కలిసి విశాఖపట్టణం ఎకనమిక్ రీజియన్ (వీఈఆర్)కి ఎకనమిక్ మాస్టర్ ప్లాన్ తయారు చేశామని చెప్పారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్టణం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, పోలవరం, కాకినాడ, తూర్పు గోదావరి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలు దీని పరిధిలోకి వస్తాయని చెప్పారువిశాఖపట్టణం ఎకనమిక్ రీజియన్ పరిధిలో ఏడు గ్రోత్ ఇంజిన్లు ఉన్నాయి. వీటిలో మ్యానుఫ్యాక్చరింగ్, సర్వీసెస్, మౌలిక వసతులు, పట్టణీకరణ, వ్యవసాయంలో 41పై ఇంపాక్ట్ ప్రాజెక్టులు ఏర్పాటవుతాయని చెప్పారు. వాటికి అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం, ప్రైవేట్ రంగాల నుంచి సమకూర్చుకుంటామని పయ్యావుల కేశవ్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. అంతేకాదు.. మెట్రో రైల్ ప్రాజెక్టులు సహా వీఈఆర్ కి సంబంధించి సుమారు 28వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టు ప్రతిపాదనలు సమర్పిస్తున్నామని చెప్పారు.వీఈఆర్ తరహాలోనే అమరావతి ఎకనామిక్ రీజియన్‌ను ప్రభుత్వం అభివృద్ధి చేయనుంది. ఈ రీజియన్ పరిధిలోకి ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పశ్చిమగోదావరి, ప్రకాశం, పల్నాడు, బాపట్ల, మార్కాపురం జిల్లాలు రానున్నాయి. ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి దోహదం చేసే వనరులు.. గ్రోత్ ఇంజిన్లు, బలాల్ని గుర్తించేందుకు శాస్త్రీయ పద్ధతుల్లో సామాజిక, ఆర్థిక అధ్యయనం నిర్వహిస్తున్నామని బడ్జెట్ ప్రసంగంలో పయ్యావుల కేశవ్ తెలిపారు.

# సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించండి

: మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి



**గుంతకల్లు ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** ఇంటి, నీటి పన్ను సకాలంలో చెల్లించి గుంతకల్లు పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి పట్టణ ప్రజలకు తెలిపారు. గురువారం పట్టణంలో పన్ను వసులపై నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ నందు కమిషనర్ లక్ష్మీదేవి పాల్గొనని బకాయి దారులకు అవగాహన కల్పించారు. ఈ డ్రైవ్ నందు రెవెన్యూ ఆఫీసర్ జయరాం, రెవెన్యూ ఇన్స్పెక్టర్స్ ఎర్రి స్వామి మరియు రామాంజనేయులు,సచివాలయ సెక్రటరీస్ పాల్గొన్నారు.

# రైతులకు యూరియా పంపిణీ



**హోళగుంద, ఫిబ్రవరి 19, ప్రజా జ్యోతి న్యూస్** – మండల కేంద్రంలోని స్థానిక రైతు సేవా కేంద్రం – 2 నందు రైతులకు యూరియా పంపిణీ చేసినట్లు వ్యవసాయాధికారి ఆనంద్ లోక్ దళ్ తెలిపారు. మండల కేంద్రం పరిధిలో బోరు బావుల కింద వరి,మొక్క జొన్న తదితర రబీ పంటలు సాగు చేసిన రైతుల కోసం 580 బస్తాల యూరియా అందుబాటులో ఉందని,గురువారం నుంచి రైతులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. యూరియా అవసరమైన రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం నకలు,ఆధార్ కార్డు నకలు కాపీలను సిబ్బందికి అందించి యూరియా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వి ఎ ఎ లు శివకృష్ణ నాయక్,రాజు నాయక్,వి హెచ్ ఎ రమేష్,రైతులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ ఆత్మీయ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుటుంబ సభ్యులు



**గుంతకల్లు ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** గురువారం ఉండవల్లి లోని ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ నివాసం లో ఉమ్మడి అనంతపురం జిల్లా కూటమి నేతలకు ఇచ్చిన ఆత్మీయ విందులో కుటుంబస భ్యులతో కలిసి పాల్గొన్న గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ గారే స్వాగతం పలకడం దగ్గర నుంచి ప్రతి ఒక్కరితో ఆత్మీ యంగా మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల కుటుంబసభ్య లను పరిచయం చేసుకోవడం మర్చిపోలేని అనుభూతిని చ్చింది. అందరితో సరదాగా గడుపుతూ కలిసి భోజనం చేసి అందరం ఒకే కుటుంబ మన్నభావన నారా లోకేష్ కల్పించారని,రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక నూతన ఒరవడి, ఇంతటి ఆత్మీయత పంచే నాయకులు, అలాంటి పార్టీతో ప్రయాణం చాలా ఆనందంగా మరియు అదృష్టంగా భావిస్తు న్నాని గుమ్మనూరు జయరాం అన్నారు.

# సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలిగా కందుకూరి స్వర్ణ ఎన్నిక

హర్షం వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు



**ఎటపాక, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి సభ్యురాలిగా పోలవరం జిల్లా ఎటపాక మండలం గన్నవరం గ్రామానికి చెందిన మహిళా నాయకురాలు కందుకూరి స్వర్ణ ఎన్నికయ్యారు. పార్టీ రాష్ట్ర అధిష్ఠానం ఈ మేరకు అధికారికంగా ప్రకటించింది. ఆమె ఎన్నికతో మండలంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహ వాతావరణం నెలకొంది. గిరిజనుల సమస్యలు, పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా దశాబ్ద కాలం గా ప్రజా పోరాటాలు సాగిస్తున్న స్వర్ణ,భూసమస్యలు, అటవీ హక్కుల చట్టం అమలు, నిరుపేదలకు సంక్షేమ పథకాల అందుబాటు, స్థానిక పలు సమస్యల వంటి అంశాలపై చురుకుగా ఉద్యమాలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల సాధికారతకు కృషి చేసి విశేష గుర్తింపు పొందారు. పార్టీ కార్యకర్తగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆమె, క్రమశిక్షణ, అంకితభావంతో అంచెలంచెలుగా ఎదిగారు. గన్నవరం ఉప సర్పంచ్‌గా స్థానిక సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించారు. జిల్లా సహాయ కార్యదర్శిగా పార్టీ బలోపేతానికి కృషి చేసి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలిగా రాష్ట్ర స్థాయి సమస్యలపై గళమెత్తారు. స్వర్ణ రాష్ట్ర సమితి సభ్యురాలిగా ఎన్నిక కావడంపై ఎటపాక మండల ప్రజలు, పార్టీ నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఆమె నియామకంతో గిరిజన ప్రాంతాల సమస్యలు, పోలవరం నిర్వాసితుల సమస్యలు రాష్ట్ర స్థాయిలో మరింత బలంగా ప్రతిధ్వనిస్తాయని అభిప్రాయపడ్డారు. పార్టీ పట్ల ఆమె చూపిన నిబద్ధతకు లభించిన గౌరవమిదని పేర్కొన్నారు.

# పెదవాగు ప్రాజెక్ట్ ని పునరుద్ధరించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య

**వేలేరుపాడు: 19 ఫిబ్రవరివేలేరుపాడు:ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్) :** పెదవాగు ప్రాజెక్ట్ కి వరదలు వచ్చి కొట్టుకు పోయి రెండేళ్లు గడుస్తున్నా,ఇప్పటికీ మరమ్మత్తులు చేయక పోవడం వల్లన విలీన మండలమైన వేలేరుపాడు రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని, వేల ఎకరాల్లో సాగుకు రావాల్సిన పంట రైతు కళ్ళ ఎదుటే ఎండిపోతుంటే ఏమి చేయలేని, దిక్కు తోచని పరిస్థితి లో రైతులు కన్నీరు పెడుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య ఆవేదన వ్యక్తం చేసారు, సిపిఐ ఆధ్వర్యంలో వేలేరుపాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి,ప్రాజెక్ట్ 70 శాతం ఆంధ్రా లో ఉన్నప్పటికి కేవలం 30శాతం మాత్రమే తెలంగాణలో ఉన్నప్పటికీ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ ను పట్టించుకోవడం లేదని ఏళ్ళు గడుస్తున్నా రైతాంగం నష్ట పోతున్నరన్నారు, త్వరిత గతిన ప్రభుత్వం ఈ యొక్క ప్రాజెక్ట్ పనులను పూర్తి చేసి, ప్రాజెక్ట్ ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్ భుజం గరావుకు అందించారు,ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా సహా య కార్యదర్శి బండి, వెంకటేశ్వర రావు, సిపిఐ మండ ల కార్య దర్శి బాడిస, రాము, రామ వరం సర్పంచ్ పిట్టా, ప్రసాద్, సిపి ఐ నాయకులు దారయ్య, సాయి బాబు, వెంకటేశ్వర్లు, బంధం, నాగేశ్వరావు పాల్గొన్నారు.



# పౌరుషానికి ప్రతీక వృషభరాజముల బల ప్రదర్శన

బిసి రాజారెడ్డి

యాగంటిలో ముగిసిన రైతు సంబరాలు

ముఖ్య అతిథిగా హాజరైన బిసి రాజారెడ్డి

విజేతలుగా నిలిచిన వృషభ రాజముల

యజమానులకు బిసి రాజారెడ్డి చేతుల మీదుగా

బహుమతులు ప్రధానం





**కోవెలకుంట్ల ( బనగానపల్లె )ప్రజా జ్యోతి = 19 యస్ భాస్కర్ రిపోర్టర్ :** వృషభరాజముల బల ప్రదర్శన పౌరుషానికి ప్రతీక అని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా యాగంటిలో ఈనెల 16వ తేదీ నుంచి రైతు సంబరాలు నిర్వహిస్తున్నారు. రైతు సంబరాల ముగింపు కార్యక్రమానికి బిసి రాజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీఉమామహేశ్వర స్వామి వార్ల సన్నిధిలో భారీ ఎత్తున రైతు సంబరాలను ఏర్పాటు చేసిన నిర్వాహకులను బిసి రాజారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. 4 పండ్ల విభాగం న్యూ కేటగిరి సీనియర్ కేటగిరి విభాగాల్లో నిర్వహించిన పోటీలకు రాష్ట్రంలోని నలుమూలల నుంచి 42 ఎడ్ల జతలు రావడం ఎంతో విశేషం అన్నారు. రైతు సంబరాలు అంటే రైతు సోదరులతో పాటు గ్రామీణ ప్రజలు ఎంతో ఆసక్తి కనబరుస్తారన్నారు. దాదాపు 10ఏళ్ల తర్వాత యాగంటిలో పెద్ద ఎత్తున రైతు సంబరాలను ఏర్పాటు చేసి పోటీలకు వచ్చిన ఎద్దుల యజమానులకు , ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు భోజన వసతి ఏర్పాటుచేసిన నిర్వాహకులను అభినందించారు. మన ప్రాంతంలో హోరాహోరీగా జరిగిన ఎద్దుల పోటీలను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. సీనియర్ కేటగిరి విభాగం పోటీలో 14 ఎద్దుల జతలు పాల్గొన్నాయి. కృష్ణాజిల్లా గన్నవరం కు చెందిన రాజా చౌదరి వృషబాలు 4500 అడుగుల దూరం రాయి ప్రథమ స్థానంలో నిలిచాయి. ఈ మేరకు ఆర్ అండ్ బి శాఖ మంత్రివర్యులు బిసి జనార్ధన్ రెడ్డి స్పాన్సర్ చేసిన యూనికాన్ బైకు(1.50 లక్షలు) ను బిసి రాజారెడ్డి చేతుల మీదుగా రాజా చౌదరికి అందజేశారు. అలాగే నంద్యాల జిల్లా పెద్దకొట్టాలకు చెందిన బోరెడ్డి కేశవరెడ్డి వృషభాలకు రెండో బహుమతి రూ.1.25 లక్షలు, బేతంచర్ల మండలం గోర్లగుట్టకు చెందిన ఇంద్రసేనారెడ్డి వృషభాలకు మూడో బహుమతి రూ.1 లక్ష రూపాయలు , బాపట్ల జిల్లా వేటపాలెంకు చెందిన శివ కృష్ణ చౌదరి, శిరీష చౌదరి వృషభాలకు నాలుగో బహుమతి రూ.80000, రాజా చౌదరి, హర్షిని బుల్స్ వృషభాలకు ఐదో బహుమతి రూ.60,000 నగదును బిసి రాజారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం లో యాగంటి దేవస్థానం చైర్మన్ బండి మౌళీశ్వర రెడ్డి, బనగానపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి , రామిరెడ్డి గారి అమర్నాథ్ రెడ్డి, వంగల పరమేశ్వర్ రెడ్డి, సంగు శంకళ్వర రెడ్డి, బత్తుల నారాయణ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ భూషన్న,పాతపాడు సర్పంచ్ మహేశ్వర రెడ్డి, ప్రసన్న కుమార్ రెడ్డి, సంగు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, పాలకమండలి సభ్యులు రామశేఖర్,బండి కుమార్ స్వామి రెడ్డి, బండి హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను అవమానించడం దళిత ఆత్మగౌరవంపై దాడి

గుమ్మాపు సూర్యవరప్రసాదరావు తీవ్ర ఖండన.

మందకృష్ణపై దేశద్రోహం కేసు నమోదు చేయాలి...

పద్మశ్రీ రద్దు చేయాలని మాల మహానాడు డిమాండ్.



**పాలకొల్లు ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి న్యూస్ :** అంబేద్కర్‌పై మందకృష్ణ మాదిగ చేసిన వ్యాఖ్యలు దళిత సమాజాన్ని తీవ్రంగా కలచివేశాయని, కోట్లాది అణగారిన ప్రజల మన సులను బాధపరిచాయని పి.వి.రావు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మాపు సూర్యవరప్రసాదరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ అనేది ఒక వ్యక్తి మాత్రమే కాదు అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక, సమానత్వ పోరాటానికి మార్గదర్శకుడని ఆయన అన్నారు. విద్యను ఆయుధంగా తీసుకుని శతాబ్దాల అన్యాయాన్ని ఎదుర్కొని రాజ్యాంగం ద్వారా ప్రతి బలహీనుడికి హక్కులు కల్పించిన మహోన్నత నాయకుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. రిజర్వేషన్ల ద్వారా కోట్లాది కుటుంబాలకు ఆశ, అవకాశాలు, గౌరవం తీసుకొచ్చిన మహత్తర చరిత్ర ఆయనదని తెలిపా రు. ఇలాంటి మహానేతపై మందకృష్ణ మాదిగ అనుచిత వ్యాఖ్యలు చేయడం దళిత సమాజ గౌరవాన్ని దెబ్బ తీసే చర్య అని, ఇది ఒక వ్యక్తిని కాదు దళితుల చరిత్రను అవమానించే ప్రయత్నమని మండిపడ్డారు. మందకృష్ణ మాదిగ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేదంటే ఈ నెల 25న కోనసీమ జిల్లా పర్యటనను అడ్డుకునేలా ఆందోళనలు చేపడతామని హెచ్చరిం చా రు. అవసరమైతే రాష్ట్రవ్యా ప్తంగా దళిత సంఘాలను ఏకం చేసి ఉద్యమాలు నిర్వ హిస్తామని స్పష్టం చేశారు. అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేసిన మందకృష్ణ మాదిగపై ప్రభుత్వం సు మోటోగా దేశద్రోహం కేసు నమోదు చేయాలని, ఆయ నకు లభించిన పద్మశ్రీ పురస్కారాన్ని తక్షణమే రద్దు చేయాలని మాల మహా నాడు రాష్ట్ర కమిటీ తరఫున డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఈ దేశ ప్రజలకు న్యాయం, సమానత్వానికి ప్రతీక అని, ఆయనను అవమానించే ప్రయత్నాలను దళిత సమాజం ఎట్టి పరిస్థి తులో ్లనూ సహించదని గుమ్మాపు సూర్యవరప్రసాదరావు హెచ్చరించారు.

# అంగరంగ వైభవంగా శ్రీదేవమ్మ దేవి విగ్రహ ఊరేగింపు కార్యక్రమం



**హోళగుంద, ఫిబ్రవరి 19, ప్రజా జ్యోతి న్యూస్** – మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో గ్రామదేవత శ్రీ దేవమ్మ దేవి నూతన ఆలయం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో రెండవ రోజు గురువారం శ్రీదేవమ్మ దేవి విగ్రహ ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభోగంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అర్చకులు హోసల్లి సురేంద్ర స్వామి ఆధ్వర్యంలో ఆలయంలో శ్రీ గణపతి పూజ, దుర్గ హోమం చేసి శ్రీ దేవమ్మ దేవి విగ్రహన్ని ఆలయ పూజారి ఇంటి దగ్గర నుంచి ఊరేగింపుగా గ్రామ పుర వీధుల గుండా దేవాలయం వరకు ఊరేగింపుగా తీసు ెళ్లారు. అమ్మవారి విగ్రహంతో పాటు ఆంజనేయ స్వామి కలశాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ ఊరేగింపులో భాగంగా డొల్లులతో, కలశాలతో, భజనలతో, కోలాటాల నృత్యాలు, వీరభద్రుడి వేషాగారంతో , బాణాసంచాతో ఊరేగింపుగా వచ్చిన భక్తులు అమ్మవారికి ఉడినింపి అమ్మవారి ఆశీస్సులను పొందారు. గంగావతి హరే శ్రీనివాస మండల అధ్యక్షుడు సతీష్ రామానుజన్ స్వామి ఆధ్వర్యంలో కోలన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. వీరభద్రుడి వేషాదారులు గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. అనంతరం జలధివాస, క్షీరాధివాస, ధ్యానాదివాస, సయ్యదివాస శ్రీ సయ్యదివాస, శ్రీదేవి దీపోత్సవం, హోమాలు కార్యక్రమాలు నిర్వహించారు అదేవిధంగా శుక్రవారం మధ్యాహ్నం 12-10 గంటలకు వృషభలగ్న విగ్రహానికి పంచామృతాభిషేకం నిర్వహించి శ్రీ దేవమ్మ దేవి విగ్రహాన్ని ప్రతిష్టించి మహా మంగళహారతి ఇవ్వనున్నట్లు తెలిపారు. దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదానకార్య క్రమంఏర్పాటు చేసినట ్లఆలయకమిట సభ్యులుతెలిపారు. ప్రజలు,భక్తులు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చెయ్యేరులో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి



**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు చెయ్యరు పంచాయితీ ప్రాంగణంలో, పంచాయతీ సర్పంచ్ చెల్లి సురేష్ మరియు మట్ట సూరిబాబు ఆధ్వర్యంలో ఘనంగా దేశభక్తి ఉత్సాహంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా కాట్రేని కోన సబ్ ఇన్స్పెక్టర్ ఐ అవినాష్ మరియు బిజెపి జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ విచ్చేసినారు. అధ్యక్షులు మట్టా శివకుమార్, సుంకర నాగేశ్వరావు, నంద్యాల చంటి మరియు సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మహానుభావుడైన మరాఠా వీరుడు, దేశనిర్మాత ఛత్రపతి శివాజీ మహారాజ్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం ద్వారా ప్రారంభమైంది. అనంతరం అతిథులుగా కాట్రేనికోన సబ్ ఇన్స్పెక్టర్ ఐ అవినాష్ ప్రసంగిస్తూ శివాజీ మహారాజ్ జీవితం, వీరత్వం, పరిపాలనా నైపుణ్యం మరియు ఆయన స్థాపించిన స్వరాజ్య సిద్ధాంతాల గొప్పతనాన్ని వివరించారు. ధర్మరక్షణ, మహిళల గౌరవ పరిరక్షణ, ధైర్యం, స్వాభిమానం మరియు మంచి పాలనకు శివాజీ మహారాజ్ చిరస్మరణీయ ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. మరొక అతిథిగా వచ్చిన బిజెపి జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ ప్రసంగిస్తూ యువత శివాజీ మహారాజ్ చూపిన మార్గంలో నడుచుకొని దేశ నిర్మాణంలో క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# పర్స్పెక్టివ్స్ ఇన్ కన్జర్వేషన్ అండ్ మేనేజ్మెంట్ ఆఫ్ బయోడైవర్సిటీ అంశంపై జాతీయ సదస్సు




**గుంతకల్లు ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్. కే. పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) నందు "పర్స్పెక్టివ్స్ ఇన్ కన్జర్వేషన్ అండ్ మేనేజ్మెంట్ ఆఫ్ బయోడైవర్సిటీ " అనే అంశంపై రెండు రోజులపాటు జరుపుకుంటున్న జాతీయ సదస్సు గురువారం రెండో రోజు ఘనంగా ప్రారంభమైనది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య అధ్యక్షతన బోటని డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జరిగిన ఈనాటి టెక్నికల్ సెషన్ లో కర్ణాటక సైన్స్ కళాశాల, ధార్వాడ్, బోటనీ డిపార్ట్మెంట్ హెచ్. ఓ. డి. ప్రొఫెసర్ కె. కోట్రేశ ప్రసంగించారు. డాక్టర్ కోట్రేశ ప్రసంగిస్తూ బయోడైవర్సిటీ అంటే భూమిపై ఉన్న అన్ని రకాల జీవులు, మొక్కలు, జంతువులు, సూక్ష్మజీవులు మరియు వాటి మధ్య ఉన్న సంబంధాల సమాహారమని, ఇది ప్రకృతి సమతుల్యతకు అత్యంత కీలకమని పేర్కొన్నా రు. మానవుని రకరకాల చర్య ల వల్ల భూమి వాతావరణం వేడెక్కుతున్నదని ఇది ఇలాగే కొనసాగితే అత్యంత ప్రమాదక రమని, ఇతర జీవరాసులు అంతరించే ప్రమాదం ఉన్నదని పేర్కొన్నారు. 350 పీపీఎం ఉండవలసిన సీూ2 ప్రస్తుతం 480 పీపీఎం దశకు చేరుకున్న దని, ప్రపంచ దేశాలు ఈ గ్రీన్ హౌస్ గ్యాసెస్ ఉద్గారాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని మన ప్రధాన మంత్రి మోదీ కూడా అంతర్జాతీయ సదస్సు లో మాట్లాడుతూ 2027 నాటికి జీరో సీూ 2 ఏమిషన్ దిశగా మన దేశం ప్రయత్నిస్తు న్నదని పేర్కొన్నారు. మన ఆహారం ధాన్యాలు, పండ్లు, కూరగాయలు అన్ని జీవవైవి ధ్య ఫలితమే అని, అనేక ఔష ధాలు కూడా మొక్కల నుంచే వస్తాయన్నారు. భారతదేశంలో అత్యంత జీవవైవిధ్యం ఉన్న నాలుగు ప్రాంతాలను హాట్ స్పాట్ లు గా గుర్తించారని అవి వెస్ట్రన్ ఘాట్స్, ఈస్ట్రన్ హిమాల యలు, ఇండో - బర్మా , అండమాన్ నికోబార్ దీవులని, ఇవి అరుదైన మరియు అంతరించిపోతున్న జాతుల రక్షణలో కీలకమని పేర్కొన్నారు. అలాగే అనేక ఔషధ మొక్కల గురించి ప్రస్తావిస్తూ భారతదే శంలో దాదాపు 8 వేల ఔషధ మొక్కలు, ప్రపంచవ్యాప్తంగా 21 వేలు ఉన్నాయని పేర్కొంటూ మన ఆయుర్వేదంలో మొక్కల నుంచి సేకరించిన ఆల్కలాయిడ్ లను వాడుతా రని దాదాపు 5వేల రకాల ఆల్కలాయిడ్లను ఇప్పటి వరకు సేకరించారని మలేరియా, చర్మ వ్యాధులు, మానసిక వ్యాధు లు మొదలు, క్యాన్సర్ చికిత్స ల వరకు వీటిని విని యోగిస్తు న్నారని, ప్రాచీన రోమ్ రాజరికంలో కూడా కొన్ని విషపూరిత పుట్టగొడుగులు, ఆల్కలాయిడ్ల ఖైదీలను చంపడా నికి, సింహాసనం కొరకు వారసు లను చంపడానికి కూడా వాడినట్టు ఆధారాలు ఉన్నా యన్నారు. అనంతరం వివిధ కళాశాలల నుంచి వచ్చిన అధ్యాపకులు విద్యార్థులు ప్రసం గించారు. తరువాత కళాశాలలో ఈ సందర్భంగా అరుదైన మొక్కలను వచ్చిన అతిథులతో నాటించారు. అనంతరం సెమినార్ లో పాల్గొన్న అధ్యాపకులకు, విద్యార్థులకు సర్టిఫి కట్లు అందజేశారు. అనంతరం ముగింపు కార్యక్రమం జరిగిం ది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడాని కి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కళాశాల ప్రిన్సిపాల్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెమినార్ కన్వీనర్ భీమ లింగ య్య,పీఎం ఉషా కోఆర్డినేటర్ ఏ రవిశంకర్ శర్మ,సెమినార్ కో కన్వీనర్ బి. జమీల బీబి, తక్కిన అధ్యాప కులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పశుపోషణకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నది.

### పాలకొల్లు డీసీ చైర్మన్ పెన్మేత్స రామభద్రరాజు



**పోడూరు, ప్రజాజ్యోతి ఫిబ్రవరి 19.:** పాడి రైతులకు ఆర్థిక వెసులుబాటు కల్పించే విధంగా పశు పోషణకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకొల్లు వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పెన్మేత్స రామభద్ర రాజు అన్నారు. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు ఆదేశాలతో మండలంలోని వద్దిపర్రు గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాడి రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని పశు వైద్యాధికారులు ఇచ్చే సలహాలు సూచనలు పాడి రైతులు పాటించి పశువుల పోషణను అభివృద్ధి చేయాలన్నారు. పశువులు ఇచ్చే పాలు ద్వారా ఆరోగ్యాన్ని పెంచుకోవచ్చు అన్నారు. పశుసంవర్ధక శాఖ ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలను పాడి రైతులు వినియోగించుకొని మెరుగైన పాల ఉత్పత్తులను సాధించాలని కోరారు. ఈ పశు వైద్య శిబిరంలో గర్భకోశ వ్యాధులకు శస్త్ర చికిత్సలు నిర్వహించారు. పశు వ్యాధులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్లపాటి రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ విప్పర్తి శారద, ఉప సర్పంచ్ లోహిదాసు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాసరావు (వాసు), నాయకులు శీలం కుమార్ స్వామి, మండల పశు వైద్యాధికారి మహేష్ కుమార్ పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శనగలకు ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోళ్లు

### మార్చి నుంచి జిల్లాలో కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**బాపట్ల ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** రబీ సీజన్లో సాగు చేసిన శనగ, మినుము, పెసర పంటలను ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)తో కొనుగోలు చేయడానికి జిల్లా యంత్రాంగం సమగ్రంగా సిద్ధమవుతోందని జిల్లా ఇంచార్జి కలెక్టర్ భావన వశిష్ట తెలిపారు. స్థానిక కలెక్టరేట్లో గురువారం నిర్వహించిన జిల్లాస్థాయి కొనుగోలు కమిటీ సమావేశంలో ఆమె అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. జిల్లాలో మార్చి మొదటి తేదీ నుంచి శనగల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. రైతు సేవా కేంద్రాల పరిధిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని వెల్లడించారు. జిల్లాలో ఈ ఏడాది విస్తీర్ణంగా శనగ సాగు జరిగిందని, నమోదు చేసిన పంటల ఆధారంగా గణనీయమైన దిగుబడి వచ్చే అవకాశం ఉందని అధికారులు వివరించారు. శనగకు ప్రభుత్వం కనీస మద్దతు ధరను ప్రకటించిందని, జిల్లాకు లక్ష్యంగా నిర్దేశించిన పరిమాణాన్ని మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని నిర్ణయించామని తెలిపారు. రైతులు నష్టపోకుండా కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగాలని ఆమె ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ కొలిచే యంత్రాలు, గోనె సంచులు, టార్పాలిన్ షీట్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని సూచించారు. సేకరించిన ధాన్యాన్ని గోదాములకు తరలించేందుకు వాహనాల ఏర్పాటుతో పాటు రవాణా చార్జీలు, హమాలీ రేట్లు తక్షణమే ఖరారు చేయాలని అధికారులకు ఆదేశించారు. కొనుగోలు సిబ్బందికి నాణ్యమైన శిక్షణ ఇవ్వాలని, కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలన్నారు. ఒక రైతు రోజుకు నిర్దిష్ట పరిమితి వరకు శనగను అమ్ముకునే అవకాశం కల్పించామని తెలిపారు. ఈ విషయంపై రైతులకు విస్తృత ప్రచారం నిర్వహించాలని, ప్రతి రైతు సేవా కేంద్ర పరిధిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో మార్క్ఫెడ్ ఏడీ కరుణశ్రీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, పౌర సరఫరాల సంస్థ జీఎం శ్రీలక్ష్మి, జిల్లా రవాణా అధికారి పరంధామరెడ్డి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఎల్లంకి కళ్యాణ్ నిశ్చితార్థం

## వధూవరులను ఆశీర్వదించిన తెల్లం రాజ్యలక్ష్మి



**పోలవరం ప్రతినిధి ఫిబ్రవరి.. 19..( ప్రజాజ్యోతి) :** కుక్కునూరు మండల పరిధిలోని గణపవరం పంచాయతీకి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లంకి లక్ష్మణ్ రావు కుమారుడు కళ్యాణ్ నిశ్చితార్థ వేడుక నేడు అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు సతీమణి తెల్లం రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**నూతన వధూవరులకు ఆశీస్సులు :** ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు. లక్ష్మణ్ రావు కుటుంబ సభ్యులతో కలిసి ఆమె కాసేపు సరదాగా మాట్లాడారు. ఈ వేడుకలో వైయస్సార్సీపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నిశ్చితార్థ వేడుకకు వచ్చిన అతిథులతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. "ప్రజలతో ఎల్లప్పుడూ కలిసిమెలిసి ఉంటూ, కార్యకర్తల ఇళ్లలో జరిగే శుభకార్యాల్లో పాలుపంచుకునే రాజ్యలక్ష్మి నిరాడంబరత అభినందనీయం" అని స్థానిక నాయకులు ఈ సందర్భంగా తమ అభిమానాన్ని చాటుకున్నారు. అత్యంత ఆత్మీయ వాతావరణంలో, కోలాహలంగా జరిగిన ఈ కార్యక్రమం గణపవరం గ్రామస్తుల మధ్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# చేనేత దుస్తులను కొనుగోలు చేస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి న్యూస్ :** రాష్ట్రంలో చేనేత కార్మికులకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో చేనేత ఽ జౌళి శాఖ మంత్రి సవిత ఆధ్వర్యంలో శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చేనేత స్టాల్స్ను నా సహచర ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సందర్శించడం జరిగింది. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన సంప్రదాయ చీరలు, దుస్తులు ఎంతో ఆకట్టుకున్నాయి. చేనేత వస్త్రాలను ప్రోత్సహిస్తూ మన సంస్కృతిని కాపాడాలనే సందేశం చాలా స్పష్టంగా కనిపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కూడా కొన్ని చేనేత దుస్తులు కొనుగోలు చేసి, మన చేనేత కార్మికులకు మద్దతు తెలియజేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన భూమా జగత్



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి న్యూస్ :** కర్నూల్ జిల్లా చీజ స్టాఫ్ రిపోర్టర్ గుమ్మాల చంద్రశేఖర్ కుమార్తె వివాహానికి కర్నూలు పట్టణంలోని శ్రీ ఆర్య కన్వెన్షన్ హాల్ నందు హాజరై నూతన వధూవరులను ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ఆశీర్వదించడం జరిగింది.

# దివ్యాంగులకు ఇళ్ల స్థలాలు కేటాయించండి



**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి పిబ్రవరి = 19 యస్.భాస్కర్ రిపోర్టర్ :** బనగానపల్లె మండలంలోని దివ్యాంగులకు అందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని నంద్యాల జిల్లా దివ్యాంగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అంజనం దేవరాజు ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించడం జరిగింది. తదనంతరం ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా దివ్యాంగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయం ఆర్డీవో గారి దృష్టికి తీసుకెళ్లగా కచ్చితంగా దివ్యాంగులు గ్రామ సచివాలయంలో తమ పేరు నమోదు చేసుకుంటే దివ్యాంగులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తారని ఆయన వికలాంగుల సంఘానికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వికలాంగుల నాయకులు గోపి భాష రాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

# అండర్ - 17 చెస్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థి

### ప్రశంసించిన జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుడు కబీర్ సాబ్




**హోళగుంద, ఫిబ్రవరి 19, ప్రజా జ్యోతి న్యూస్ –** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థి మంత్రసాని.సూర్యప్రకాష్ కర్నూలు జిల్లా డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో ఈనెల 17న జరిగిన ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్ అథారిటీ లీగ్ నందు అండర్ 17 చెస్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించి ఈనెల 21 మరియు 23వ తేదీలలో తిరుపతిలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కబీర్ సాబ్ తెలిపారు. చెస్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చిన విద్యార్థి మంత్రసాని సూర్యప్రకాష్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడుతోపాటు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, గ్రామస్తులు అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థి మంత్రసాని సూర్యప్రకాష్ మరిన్ని మంచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# అగ్ని ప్రమాదాలపై ఐఓసీలో మాక్ డ్రిల్



**గుంతకల్లు ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** గుంతకల్ మండలం నక్కల దొడ్డి ఐఓసీఎల్ వద్ద ఐఓసి సీనియర్ డిపో మేనేజర్ హరీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం అగ్ని ప్రమాదాలపై మాక్ డ్రిల్ ప్రదర్శించారు. ఈ మాక్ డ్రిల్ లో జిల్లా ముఖ్యఅతిథిగా ఇండస్ట్రియల్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొ న్నారు. ఐ ఓ సి వద్ద ప్రమా దాలు సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై మాక్ డ్రిల్ నిర్వహించారు. ప్రమాదాలు జరిగిన వెంటనే సంబంధిత ఐ ఓ సి అధికా రులు, ఫైర్, స్థానిక పోలీసులు అప్రమత్తమయ్యారు. సంఘట న స్థలానికి ఫైర్ సిబ్బంది చేరు కుని ప్రమాదానికి గురైన క్షతగాత్రులను ఐఓ సీకి చెందిన అంబులెన్స్ లో ఆసుపత్రిలకు తరలించారు. సంఘటన స్థలం లో ఐఓసీ డిపో నుంచి పెట్రోల్ లోడ్ తో వెళ్తున్న ట్యాంకర్ బోల్తాపడడంతో టాంకర్ లోని ఇంధనం రోడ్డుపై పారుతుం డగా ప్రజలు కు ఇంధనాన్ని తీసుకెళ్లడానికి చేసే ప్రయత్నం లో ప్రమాదాలు జరుగుతాయ ని ఆ సమయంలో అధికంగా ప్రాణనాష్టం జరిగే ప్రమాదం ఉన్నట్లు మాక్ డ్రిల్ ప్రదర్శిం చారు. ఈ మాక్ డ్రిల్ లో జిల్లా మరియు ఇన్స్పెక్టర్ ఫ్యాక్టరీ మురళీకృష్ణ మరియు గుత్తి బీపీసీఎల్ అధికారులు కూడా హెచ్ సి పి ఎల్ అధికారులు పాల్గొన్నారు. ఏడిఎఫ్ అసిస్టెంట్ జిల్లా ఫైర్ ఆఫీసర్ మరియు రూరల్ ఎస్ ఐ బాలముని పాల్గొన్నారు. అధికారులు చరణ్ తేజ్ సేఫ్టీ ఆఫీసర్ అమల్ మాలిక్ ఐఓసీ ఎంప్లాయిస్ లోకల్ సెక్రెటరీ ఖలీల్ భాషా మరియు నక్కని దొడ్డి మెడికల్ ఆఫీసర్ ఏఎన్ఎం మేడం ఆశ వర్కు సిబ్బంది, ట్యాంకర్ డ్రైవర్లు క్లీనర్లు,ఐఓసీ లైసెన్స్ నజీర్ సిబ్బంది పాల్గొన్నారు. మాక్ డ్రిల్ అనంతరం ఐఓసి డిపో ఎదుట ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లా డారు. మాక్ డ్రిల్ ప్రమాదాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై నైపుణ్యం పెరుగు తుందని అభిప్రాయపడ్డారు. ప్రధానంగా ప్రాణనష్టం జరగ కుండా వెంటనే తీసుకోవాల్సిన అంశాలపై ఐఓసీ స్టాప్ కు తెలియజేశారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**గుంతకల్లు ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** గురువారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బిజెపి పట్టణ అధ్యక్షులు వడ్డే రమేష్, ఎఫ్.సి.ఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ వనగొంది విజయలక్ష్మి, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ గుర్రం సూర్యనారాయణ, బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి విశ్వనాథ్, బిజెపి సీనియర్ నాయకులు హరిహరనాథ్, పట్టణ కార్యదర్శి నారాయణ రెడ్డి,చంద్ర శేఖర్ మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని తన రాజ్యంలోని ఆడవాళ్ల అంద రిని మరియు తన శత్రురాజ్య స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు.

# క్రమశిక్షణ, దాతృత్వం, సోదరభావానికి ప్రతీక రంజాన్

### ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి అబ్దుల్ సుబాన్



**హోళగుంద, ఫిబ్రవరి 19, ప్రజా జ్యోతి న్యూస్** – పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి అబ్దుల్ సుబాన్ హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రమశిక్షణ, దాతృత్వం, సోదరభావానికి రంజాన్ పండుగ ప్రతీక అని అన్నారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలతో, అల్లాహ్ అనుగ్రహం కోసం చేసే ప్రార్థనలు అందరి జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సామరస్యం వెల్లివిరియాలని, పేద ప్రజల పట్ల కరుణ చూపడమే పవిత్ర రంజాన్ పండుగ ఇచ్చే గొప్ప సందేశమని ఆయన పేర్కొన్నారు.

# సరస్వతి పూజ కార్యక్రమానికి విద్యార్థుల వద్ద 300 వసూలు...?

### తెదేపా నాయకులు ఆరోపణ



**హోళగుంద, ఫిబ్రవరి 19, ప్రజా జ్యోతి న్యూస్** – జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన సరస్వతి పూజ కార్యక్రమానికి పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న 315 మంది విద్యార్థుల నుంచి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు ఒక్కో విద్యార్థి వద్ద రూ. 300 రూపాయలు వసూలు చేశారంటూ స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపణ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఏడాదికి ఒకసారి నిర్వహించే కార్యక్రమాలకు కూడా విద్యార్థుల వద్ద అక్రమంగా వసూలు చేస్తే ఎలా అని ప్రశ్నించారు. దీనిపై సంబంధిత జిల్లా విద్యాధికారులు విచారణ చేసి కారకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పంపాపతి, మండల టిడిపి నాయకులు ఎర్రిస్వామి, దిడ్డి వెంకటేష్, జనసేన మండల కన్వీనర్ అశోక్, టీడీపీ యువ నాయకులు తిక్కస్వామి, బసవ తదితరులు పాల్గొన్నారు. ఈ విషయంపై ప్రధానోపాధ్యాయుడు కబీర్ సాబ్ కు వివరణ కోరగా విద్యార్థుల వద్ద ఎలాంటి డబ్బులు వసూలు చేయలేదని తెలిపారు.

# మధ్యాహ్నం భోజనం పథకాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో పుల్లయ్య



**నందవరం (ప్రజా జ్యోతి) 19:** మండల కేంద్రం ఎస్సీ కాలనీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన ఎంపీడీవో పుల్లయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని తనిఖీ చేయడమైనది. ప్రభుత్వం వారి మెనూ ప్రకారం రోజు నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని వంట ఏజెన్సీలకు తెలిపారు. తర్వాత స్కూల్ టీచర్లతో సిలబస్ గురించి అడిగి, ఐదవ తరగతి పిల్లల పఠన సామర్థ్యంను పరిశీలించడ మైనది. స్కూలుకు పక్కన ఉన్న రెండవ అంగన్వాడి కేంద్రంలో అటెండెన్స్ రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్, హోమ్ డెలివరీ రిజిస్టర్లను తనిఖీ చేసి పిల్లలకు జ్ఞాపకశక్తి పెరిగే విధంగా పదాలు నేర్పించాలని, పిల్లలు అందరూ స్కూల్కు వచ్చేలా చూసుకోవాలని అంగన్వాడి టీచర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి రఘునాథ్, డిప్యూటీ ఎంపీడీవో రామచంద్ర పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాట్రేనికోనలో టిప్పర్ హల్చల్



**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** మండల కేంద్రమైన కాట్రేనికోన లో మట్టి, కంకర టిప్పర్లు జనాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. రాత్రి పగలు అన్న తేడా లేకుండా ఆర్ అండ్ బి రోడ్డుపై అతి వేగంగా వెళుతున్నాయి. గురువారం సాయంత్రం కాట్రేనికోన గేట్ సెంటర్లో స్కూలు విద్యార్థులను దింపుతున్న బస్సు ను ఒక టిప్పర్ ఓవర్ టేక్ చేసింది. దీంతో ట్రాఫిక్కు అంతరాయం కలిగింది. స్థానికులు వెంటనే జోక్యం చేసుకుని టిప్పర్ డ్రైవర్ కు చివాట్లు పెట్టారు. గేట్ సెంటర్లో ఒక కానిస్టేబుల్ను నియమించాలని స్థానికులు కోరుతున్నారు.

# గోవా నమూనాతో బాపట్ల తీరానికి కొత్త దిశ

### గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు ను కలిసిన జిల్లా కలెక్టర్ డా వినోద్ కుమార్ వాసుదేవ బృందం



**బాపట్ల ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల తీర ప్రాంతాన్ని సమగ్ర పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో గోవా పర్యటనలో ఉన్న బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు ను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ భేటీ సందర్భంగా తీర ప్రాంత పర్యాటక అభివృద్ధి, బీచ్ నిర్వహణ విధానాలు, భద్రతా చర్యలు, పర్యావరణ పరిరక్షణ, ప్రజా భాగస్వామ్యం వంటి కీలక అంశాలపై సవివరంగా చర్చించారు. గోవా రాష్ట్రంలో బీచ్ పర్యాటక రంగం అభివృద్ధి చెందిన విధానం, అక్కడి సమగ్ర ప్రణాళికలు, శుభ్రత నిర్వహణ, పారిశుద్ధ్య సదుపాయాలు, పార్కింగ్ వ్యవస్థ, లైఫ్ గార్డుల నియామకం, సీసీ కెమెరాల పర్యవేక్షణ, టూరిస్ట్ ఫ్రెండ్లీ వాతావరణం వంటి అంశాలను బాపట్ల తీర ప్రాంతం లో అమలు చేసే అవకాశాలను కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాపట్ల తీరానికి సహజసిద్ధమైన అందాలు, విశాలమైన బీచ్ ప్రాంతం ఉన్నాయని, సరైన ప్రణాళికతో అభివృద్ధి చేస్తే రాష్ట్ర స్థాయిలోనే కాక జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొందే పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకుంటుందని తెలిపారు. గోవా నమూనాలో ఉన్న సౌకర్యాలను అధ్యయనం చేసి, బాపట్ల తీరానికి అనుకూలంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని పేర్కొన్నారు. గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు బాపట్ల తీర అభివృద్ధి ప్రయత్నాలను అభినందిస్తూ, పర్యాటక అభివృద్ధి అనేది స్థానిక ఉపాధి అవకాశాలను పెంచడమే కాక, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను కాపాడుతూ, సుస్థిర అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఈ పర్యటనలో భాగంగా బృందం గోవాలోని ప్రముఖ బీచ్ ప్రాంతాలను సందర్శించి అక్కడి మౌలిక సదుపాయాలు, నిర్వహణ పద్ధతులను పరి శీలించింది. బాపట్ల తీరాన్ని కుటుంబాలకు అనుకూలమైన, భద్రత కలిగిన, శుభ్రతతో కూడిన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా త్వరలోనే కార్యాచరణ ప్రారంభమవుతుందని అధికార వర్గాలు వెల్లడించాయి. బాపట్ల తీర ప్రాంత అభివృద్ధికి ఈ పర్యటన కీలక మైలురాయిగా నిలవనుందని కలెక్టర్ తెలిపారు. ఈ బృందానికి బాపట్ల జిల్లా కలెక్టర్ తో పాటు బాపట్ల మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి, చీరాల తహసీల్దార్ కె. గోపీకృష్ణ, వెటపాలెం ఎంపీడీవో, బీడీవో ఎం. రాజేష్ బాబు, జిల్లా పర్యాటక అధికారి అలీ అస్గర్ షేక్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ప్రాజెక్ట్ మేనేజర్లు శివ సరణ్ మరియు సాజిత్ షేక్ పాల్గొన్నారు.

# పాడైపోయిన నీళ్ల ట్యాంక్ బోర్ స్థానంలో నూతన బోరును ఏర్పాటు చేసి ఆ కాలనీ ప్రజలను ఆదుకోవాలి

### ఏపీ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు)



ఎమ్మిగనూరు( ప్రజా జ్యోతి )19 : స్థానిక పట్టణంలో లక్ష్మీపేట సమీపంలో పాత సూర్య సిల్క్ పరిశ్రమ దగ్గరలో నీళ్ల ట్యాంక్ పాడైపోయిన బోర్ మోటర్ స్థానంలో నూతన బోర్ మోటర్ ను ఏర్పాటు చేసి కాలనీ ప్రజల దాహం తీర్చాలని ఏపీ మహిళా సమాఖ్య ఎన్ (ఎఫ్ ఐ డబ్ల్యు)పట్టణ కార్యదర్శి యు. ఈరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కాలనీలో పాడైపోయిన వాటర్ ట్యాంక్ ను ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పరిశీలన చేసి అక్కడే నిరసన వ్యక్తం చేయడం జరిగిందని వారు తెలిపారు. ఆ ట్యాంకు చుట్టుపక్కల కాలనీ ప్రజలకు వాడుకోవడానికి మరియు తాగడానికి నీరు లేక కాలనీ ప్రజలు దాహం దాహం అంటున్నారని కాబట్టి పాడైపోయిన నీళ్ల ట్యాంక్ మోటర్ స్థానంలో కొత్త బోర్లు మోటర్ ను ఏర్పాటు చేయాలని పలుమార్లు మున్సిపల్ అధికారికి డిఈ గారి దృష్టికి తీసుకెళ్లిన ఏమాత్రం స్పందించకపోవడం బాధాకరమని, వేసవి సమీపిస్తున్న సమయంలో నీళ్ల ట్యాంకుల బోర్ మోటర్లు చెడిపోతే ప్రజలు వాడుకోవడానికి, త్రాగడానికి నీరు లేక కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా పట్టణంలో నీళ్ల ట్యాంక్ బోర్ మోటర్లు పాడైపోతే ప్రజలకు నీళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతుంటారని కాబట్టి అలాంటివి కూడా నూతన బోర్ మోటర్లు వెయ్యాలని ఆమె తెలిపారు. కాబట్టి మున్సిపల్ అధికారులు స్పందించి పట్టణంలో పాడైపోయిన వాటర్ ట్యాంకులను మోటార్లను మార్చాలని లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం ముందు ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

# బాపట్ల గడియారం స్తంభం వద్ద అనధికార ఆక్రమణలపై కఠిన చర్యలు



**బాపట్ల ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల పట్టణ నడిబొడ్డున ఉన్న గడియారం స్తంభం పరిసర ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రరూపం దాల్చడంతో పట్టణ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. వాహనదారులు మరియు పాదచారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపిఎస్ ఆదేశాల మేరకు సిఐ రాంబాబు ఆధ్వర్యంలో ఎస్ఐ విజయ్ కుమార్ మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. రహదారులపై అనధికారంగా నిలిపిన తోపుడు బండ్లు, తాత్కాలిక దుకాణాలు మరియు ఇతర ఆక్రమణలను తొలగించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సజావుగా సాగేందుకు ఈ చర్యలు ఉపయోగపడతాయని పోలీసులు తెలిపారు. ప్రజలు రహదారులను ఆక్రమించకుండా సహకరించాలని, పాదచారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పునరావృతంగా ఆక్రమణలు చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత, సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన రవాణా వాతావరణం కల్పించేందుకు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# కాట్రేనికోన మండలంలో 2225 ఇళ్ల కోసం ప్రతిపాదనలు. హౌసింగ్ ఎ ఇ వేణు



**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** కాట్రేనికోన మండలంలో సొంత ఇంటి కల కోసం కాట్రేనికోన మండలం హౌసింగ్ ఎ ఇ వేణు తెలిపారు. కాట్రేనికోన మండలంలో 2225 ఇళ్లకు సంబంధించి ప్రతిపాదనలు పంపగా గతంలో మంజూరైన 1,146 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని 2021-22లో మరో 806 ఇళ్లు మంజూరయ్యాయని వేణు తెలిపారు. కొత్త ఇల్లు మంజూరు అయిన వెంటనే లబ్ధిదారులకు సమాచారం అందిస్తామని అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మౌలిక వసతుల కల్పనతో గ్రామాల అభివృద్ధి

- కూటమి హయంలో శరవేగంగా సీసీ రోడ్లు నిర్మాణాలు
- అడుగడుగునా కనబడుతున్న అభివృద్ధి
- ఎమ్మెల్యే ఎన్.ఈ.ఆర్ ,ఎంపీ కలిశెట్టి నాయకత్వంలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి
- విజయనగరం పార్లమెంటరీ బీసీ కమిటీ అధికార ప్రతినిధి కంచరాన సూరన్న నాయుడు





**జి సిగడాం, ప్రజాజ్యోతి న్యూస్ :** మౌలిక వసతుల కల్పనతోనే గ్రామాల అభివృద్ధి అని ఆ దిశగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని విజయనగరం పార్లమెంటరీ బీసీ కమిటీ అధికార ప్రతినిధి కంచరాన సూరన్న నాయుడు అన్నారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆదేశాలతో మండల పార్టీ అధ్యక్షులు కొమరాపు రవికుమార్ ప్రోద్బలంతో కంచరాన సూరన్న నాయుడు ఆధ్వర్యంలో జి సిగడాం మండలం దవళపేట గ్రామ పంచాయతీ పరిధిలో సీసీ రోడ్లు, విజయరామాపురం బీటీ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. డి.ఈ శ్రీరాములు , ఏ.ఈ పర్యవేక్షణలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తోనే గ్రామాల. అభివృద్ధి సాధ్యమని , ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన అతి కొద్ది వ్యవధిలోనే గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తిస్థాయిలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించే దిశగా చర్యలు చేపడుతుందని తెలిపారు. అటు సంక్షేమం , ఇటు అభివృద్ధి సమపాళ్లలో అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే ఎన్.ఈ.ఆర్ ,ఎంపీ కలిశెట్టి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అన్ని గ్రామాలు అభివృద్ధి పథంలో పయని స్తున్నాయన్నారు.

# ఐటిడిఏ అధికారుల ఏకపక్ష నిర్ణయం సరైనది కాదు




**బుట్టాయగూడెం ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):–** ఐటిడిఏ అధికారుల ఏక పక్ష నిర్ణయంతో గిరిజన విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతారని పిడిఎస్యు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ రామ్మోహన్ అన్నారు.బుట్టాయిగూడెం పి ఆర్ భవనం నందు విద్యార్థి యువజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం బుట్టాయిగూడెం గిరిజన బాలుర కళాశాల వసతి గృహము స్థలములో వ్యాపార భవనాలను నిర్మించవద్దని రౌండ్ టేబుల్ సమావేశం పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నే వినోద్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా డి ఎస్ యు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ మాట్లాడుతూ బుట్టాయిగూడెం ఎస్టి గిరిజన బాయ్స్ హాస్టల్ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయడం ఐటిడిఏ అధికారుల ఏకపక్ష ధోరణికి నిదర్శనం అన్నారు. దీనివల్ల గిరిజన విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అందుగుల ఫ్రాన్సిస్ మాట్లాడుతూ హాస్టల్ స్థలములో కొత్త హాస్టల్ భవనాలు కట్టకుండా ఎక్కడో నాలుగు కిలోమీటర్లు దూరంలో కట్టడం వలన గిరిజన విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని అన్నారు.సిపిఐ మండల నాయకులు బి కిషోర్ మాట్లాడుతూ కాలేజీలకు దగ్గరగా ఉన్న పాత హాస్టల్ లో వేలమంది ఏజెన్సీ విద్యార్థులు విద్యనభసించి మంచి స్థాయికి వెళ్లారన్నారు. కానీ నేడు ఐటిడిఏ అధికారులు గిరిజనే తరుల మాటలను వింటూ ఏజెన్సీ చట్టాలను తుంగలోకి తొక్కుతూ గిరిజన విద్యార్థులకు నష్టం చేసే విధానాలను చేస్తు న్నారని విమర్శించారు.పి వై ఎల్ నాయకులు తగరం బాబు రావు మాట్లాడుతూ ఐటిడిఏ అధికారులు షాపింగ్ కాంప్లెక్స్ భవనాలు నిర్మాణం చేయడం అత్యంత దుర్మార్గం అన్నారు. కళాశాల హాస్టల్ స్థలములో హాస్టల్ నిర్మిస్తామని ఇప్పుడు వ్యాపార భవనములు నిర్మించి విద్యార్థులకు విద్యను దూరం చేయడం అన్యాయం అన్నారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు రవ్వ బసవరాజు మాట్లాడుతూ ఐ టి డి ఏ పిఓ గిరిజన విద్యార్థులు పక్షాన పని చేయకుండా వ్యాపారాలు చేయడం హేయమైన చర్య అని అన్నారు.ఖండించారు. పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు కాకి నాని మాట్లాడుతూ షాపింగ్ కాంప్లెక్స్ భవనాల నిర్మాణ పనులను నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ చెప్పినప్పటికీ ఐటిడిఏ పివో అత్యంత దుర్మార్గంగా గిరిజన విద్యార్థులను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేసే విధంగా టీచర్స్ క్వాటర్స్ దగ్గర హాస్టల్ నిర్మాణం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారనిదుయ్యబట్టారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో బుట్టాయిగూడెం హాస్టల్ స్థలం వద్ద శనివారం ప్రజలతో పెద్ద ఎత్తున ధర్నా చేయాలని,ఆదివారం ఎమ్మెల్యేని కలవాలని,సోమవారం ఐటిడిఏను ముట్టడించాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ నాయకురాలు కె అమూల్య,పి వై ఎల్ నాయనాయకులు ఈ భూషణం, జి రమేష్, పి డి ఎస్ యు కే.మునేష్, ఎం. శ్యామ్, కె రామ్ చరణ్, బి మధు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ డిగ్రీ కళాశాల మంజూరు చేయండి!

అసెంబ్లీ సాక్షిగా గలమెత్తిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే!



**ఫిబ్రవరి 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరుకు ఉర్దూ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి గురువారం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో అధికంగా ముస్లింలు నివసిస్తున్నారని, 35 నుండి 40 వేల మంది ఓటర్లు నివసిస్తున్నారని, ముందుగా ప్రొద్దుటూరు లో ఉర్దూ హైస్కూల్ మాత్రమే వుండేదని, 2008 లో ఇంటర్మీడియట్ ఉర్దూ కళాశాల ఏర్పాటు చేశారని, ప్రస్తుతం డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారని వివరించారు. ప్రొద్దుటూరు చుట్టు ప్రక్కల ఎక్కడా ఉర్దూ డిగ్రీ కళాశాల లేని కారణంగా, అనువైన వసతులున్న ప్రొద్దుటూరు పట్టణంలో ఉర్దూ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే ప్రొద్దుటూరు తో పాటు పరిసర ప్రాంతాల వారికి ప్రయోజనకరమని తెలిపారు. ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.

# అంకెల గారడి బడ్జెట్..

అభివృద్ధి సంక్షేమాన్ని విస్మరించిన కూటమి ప్రభుత్వం..

మాజీ ఎమ్మెల్యే కదిరి



**కనిగిరి ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి :** కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెల గారడీ బడ్జెట్ అని పేదల అభివృద్ధి ,సంక్షేమాన్ని విస్మరించిందని మాజీ ఎమ్మెల్యే ,విశాఖ పార్ల మెంట్ వైసీపి పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు .శీలం వారిపల్లి లోని కదిరి బాబురావు క్యాంపు కార్యాలయంలో గురువారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు .ఈ సంద ర్భంగా మాట్లాడుతూ నూతనంగా మార్కాపురం జిల్లా ఏర్పా టుచేసి మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్లో నిధులు కేటాయిం చకపోవడం జిల్లా ప్రజలను దగా చేయడమే అని విమర్శిం చారు .జిల్లా జీవనాడి అయిన వెలుగొండ ప్రాజెక్టును 2026 జూన్ కి పూర్తి చేస్తామని చెప్తూ బడ్జెట్లో 490 కోట్లు మాత్రమే కేటాయించడం పాత అప్పులకే తప్ప ప్రాజెక్టు పూర్తి కాదని పేర్కొన్నారు.అదేవిదంగా ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు కావస్తున్న కొత్తగా పెన్షన్లు, నిరుద్యోగ భృతి, యువకులకు ఉద్యోగ అవకాశాలు, కొత్త రేష న్ కార్డులు, మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇవ్వాల్సిన వీటికి బడ్జెట్లో నిధులు కేటా యించకపోవడం ఏమిటని ప్ర శ్నించారు .సూపర్ సిక్స్ హామీ లు అమలుకు అనుగుణంగా బడ్జెట్లో ప్రస్తావ నలు తేకపో వడం విచారకర మని అన్నా రు.ఈ కార్యక్రమం లో పిసిపల్లి మండల యంపిపి అత్యాల జప్పన్న, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు పో లు జయరామి రెడ్డి, సర్పంచ్ షే క్ బుజ్జి, నరాల కొండారెడ్డి, మడతల ఓబులరెడ్డి, లింగలదిన్నె నర సింహ రెడ్డి, ముప్పూరు శ్రీను, చల్లా కృష్ణ, మన్నెపల్లి పెద్ద న్న, గోనుచంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు మునగలనారాయణ రెడ్డి,మూరంకాశిరెడ్డి, షేక్ అహమ్మద్,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం, ఉచిత పశువైద్య శిబిరం

ఎన్.ఎస్.ఎస్ యూనిట్ -- పశువైద్య కళాశాల, ప్రొద్దుటూరు.




**ఫిబ్రవరి 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** పశువైద్య కళాశాల, ప్రొద్దుటూరు ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో దేవగుడి గ్రామంలో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం సందర్భంగా ఉచిత పశువైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని సహాయ సంచాలకులు డా. శ్రీధర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ శిబిరంలో మొత్తం 40 కేసులకు గైనకాలజీ, మెడిసిన్ మరియు శస్త్రచికిత్స సంబంధిత వ్యాధులకు ఉచిత వైద్యసేవలు అందించబడినవి. అదనంగా పశువులకు ఉచిత పురుగుమందు (డీవార్మింగ్) కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామీణ రైతులకు పశుసంరక్షణ, సమతుల ఆహారం, వ్యాధి నిరోధక చర్యలు మరియు శుభ్రతపై అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్త డా. డి. ఇందిరా, డా. సుధాకర్, డా. జాన్ సుధాకర్, డా. భార్గవి, డా. వంశీ, డా. అంజలి అలాగే ఎన్.ఎస్.ఎస్ స్వచ్ఛంద సేవకులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. గ్రామస్థులు ఈ ప్రత్యేక శిబిరానికి విశేష స్పందన చూపిస్తూ పశువైద్య కళాశాల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ శాఖ వారి ఇంట్లో 'తెల్ల' కార్డు వెలుగులు

పేదవారికి నోరు కొడుతూ : ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో రేషన్ బియ్యం!

పేదల బియ్యం.. గద్దల పాలు:

లైన్ మెన్ భార్య అంగన్వాడీ కార్యకర్త అయితే రేషన్ కార్డు ఉండకూడదా ?

నిబంధనలు సామాన్యులకేనా?

ప్రభుత్వ ఉద్యోగికి దారిద్ర రేఖకు దిగువన ఉన్నట్లా ? ఒక్కరికే ప్రభుత్వం నుండి రెండు లబ్దులు వర్తిస్తాయా ? తెల్ల రేషన్ కార్డు ఎలా ఇచ్చారులి? ?తనిఖీలు కరువు? పర్యవేక్షణ లోపం? కాసులకు రెవిన్యూ కార్యాలయంలో అన్నీ సాధ్యమేనా ? అంగన్వాడీ కార్యకర్త అక్రమంపై అధికారుల మౌనం! ?అర్హులకేనా ఆసరా? లైన్ మెన్ వేతనం వస్తున్నా పేదరికపు కార్డు ఎందుకు? విచారణ చేయకనే మంజూరు చేస్తారా నిర్లక్ష్యమా లేక కాసులకు కక్కుర్తా ? ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో తెల్ల రేషన్ కార్డు!






**ప్యాపిలి ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి :**ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన పేదలకు ఆకలి తీర్చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వామ్యంతో ఆసరా ... అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిబంధనలను కట్టుదిట్టంగా ఖఠినతరం చేస్తోంది. అయితే, క్షేత్రస్థాయిలో మాత్రం విరుద్ధమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. తాజాగా ప్యాపిలి మండలంలోని బోయవాండ్ల పల్లె గ్రామంలో ఒక అంగన్వాడీ కార్యకర్త సుభద్రమ్మ కుటుంబం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండటం చర్చనీయాంశంగా మారింది.నిబంధనలు ఏం చెప్తున్నాయి? ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం.. కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి ఉన్నా, లేదా నెలకు నిర్ణీత ఆదాయం కంటే ఎక్కువ సంపాదన ఉన్నా వారు తెల్ల రేషన్ కార్డుకు అనర్హులు. ముఖ్యంగా:కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లేదా పెన్షనర్ అయి ఉండకూడదు.?వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.5 లక్షలు, పట్టణాల్లో రూ. 2 లక్షల లోపు ఉండాలి.?నాలుగు చక్రాల వాహనం ఉండకూ డదు.?స్థానికంగా అంగన్వాడీ కార్యకర్తగా విధులు నిర్వ హిస్తున్న భర్త కుల్లాయప్ప విద్యుత్ శాఖలో జక్కసాని కుంట్ల లైన్ మెన్ గా పనిచేస్తున్నారు. లైన్ మెన్ అనేది ప్రభుత్వ/ నియంత్రిత సంస్థలో బాధ్యతాయుతమైన వేతనం పొందే పదవి. అయినప్పటికీ, ఆ కుటుంబం పేదరిక రేఖకు దిగువన ఉన్నట్లు చూపిస్తూ తెల్ల రేషన్ కార్డును పొందింది. దీని ద్వారా ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యంతో పాటు ఇతర సంక్షేమ పథకాలను కూడా పొందుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ?పేదల హక్కుకు గండి ?"నిజమైన పేదలకు రేషన్ కార్డులు రాక ఇబ్బంది పడుతుంటే, వేలల్లో జీతాలు తీసుకునే ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు రేషన్ కార్డులు ఉండటం దారుణం" అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి అక్రమాలు జరుగుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.ఇంకా మండలం లో ఇలాంటివి చాలా ఉన్నట్లు చెబుతున్నారు ఇలాంటి వాటి పై అధికారులు దృష్టి పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# కనిగిరి ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన జి, సందీప్.




**కనిగిరి ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి :** కనిగిరి పట్టణ పోలీసు స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ జి.సందీప్ గురువారం స్థానిక పోలీసు స్టేషన్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఒంగోలు నుండి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఎస్ఐ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా స్టేషన్ సిబ్బంది, పలువురు ప్రముఖులు ఎస్ఐ సందీప్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, శాంతి భద్రతలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని, అందుకు సహకరించాలని ప్రజలను కోరారు. అలాగే అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం



**హోళగుంద, ఫిబ్రవరి 19, ప్రజా జ్యోతి న్యూస్ –** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమవడంతో హోళగుంద మండల కేంద్రంలో ముస్లిం సోదర,సోదరీమణులు, చిన్నారులు గురువారం తెల్లవారుజామున ఐదు గంటల లోపే సహరి భోజనంతో ఉపవాస దీక్షను ప్రారంభించారు.బుధవారం రంజాన్ నెలవంక కనిపించడంతో బుధవారం రాత్రి నుండి రంజాన్ మాసంలో ప్రత్యేక తారావి నమాజును ప్రారంభించారు. రంజాన్ నెల సందర్భంగా జమాతే అహలె హదీస్, అహలే సున్నతుల్ జమాత్, తబ్లిక్ జమాత్ మసీదులు ఉపవాస దీక్షలతో కిటకిటలాడాయి.నెలపాటు ముస్లింలు ఉపవాస దీక్షలను ఎంతో నియమ నిష్టలతో కఠోర ఉపవాసం చేస్తారు. అధికంగా మసీదులో ఖురాన్ చదవడం, దువా చేయడం జరుగుతుంది.సహరి 5 గంటల్లోపు చేయాల్సి ఉండగా ఇఫ్తార్ ఆరున్నర గంటలకు ముస్లింలు చేస్తారు. రంజాన్ నెల సందర్భంగా ఆయా మసీదు కమిటీలు, ముతవల్లీలు, మత పెద్దలు ఉపవాస దీక్షల కోసం త్రాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ఇతర సదుపాయాలను కల్పించారు. ప్రత్యేకంగా మౌల్వీలు, మసీదు ఇమామ్లు రంజాన్ నెల ప్రత్యేకత, ఉపవాస దీక్ష ల గురించి బోధిస్తారు. ప్రపంచశాంతి కోసం సర్వజనులు ఆరోగ్యంగా సుఖంగా ఆర్థికంగా బాగుండాలంటూ అలాగే వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రాజెక్టులు చెరు వులు నిండాలని పాడిపం టలు కళకళలాడాలంటూ ముస్లిం సోదరులు ప్రార్థన చేశారు. కొన్ని మసీదులను రంగురం గుల విద్యుత్ దీపాలతో అలం కరించారు. ఆయా మసీదుల లో దాతలు, ముస్లిం యువకు లు ఉపవాస దీక్షులకు ఖర్జూర పండ్లను పంపిణీ చేశారు అఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. మండలం లోని ఎల్లార్తి, చిన్నహేట, గజ్జ హల్లి, వంద వాగలి, ఇంగళదహాళ్, సులువాయి, హెబ్బటం, నేరనికి,తదితర గ్రామాలలో ముస్లింలు రంజాన్ ఉపవాస దీక్షలను పాటించారు.రంజాన్ నెల సందర్భంగా విద్యుత్, త్రాగునీరు సక్రమంగా సరఫరా చేయాలని ముస్లిం పెద్దలు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# అన్నవరం గ్రామంలో మురళీరాజు గారు పర్యటన




**కాకినాడ జిల్లాప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ :బి ఎస్ వి ప్రసాద్** :వైస్సార్సీపీ నాయకులు కొండపల్లి అప్పారావు ని పలకరించిన మురళీరాజు శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో వైఎస్ఆర్సిపి నాయకులు కొండపల్లి అప్పారావు గారు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆరోగ్యం బాగోలేని కారణంగా అప్పారావు పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని ఆ కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని భరోసా కల్పించినలిప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఒ నరసాపురం పార్లమెంటు పరిశీలకులుఒ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దడాల సతీష్ బొబ్బిలి వెంకన్నబాబు ,తాటిపాక కృష్ణ ,వార్డు నెంబర్ గంపల సత్తిబాబు, పలివెల కొండలరావు ,వీ.ూ ,కొల్లు గణేష్ ,పలివెల ఈశ్వర్ రావు ,గంపల జయ గంగరాజు ,కోలా తాతబాబు ,బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు ,దాడి పుత్రయ్య జువ్వల రాజు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పెన్నం నరసింహులు ను పరామర్శించిన. మాజీ ఎమ్మెల్యే కదిరి



**కనిగిరి ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి :** శీలంవారిపల్లి గ్రామానికి చెందిన పెన్నం నరసింహులు అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు గురువారం శీలంవారిపల్లిలో నరసింహులు నివాసగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకొని తగుజాగర్తలు తీసుకోవాలని సూచించారు.కనిగిరి ఏరియా ప్రభుత్వ వైద్య కళాశాల సూపరిండెంట్ వెంకట సుబ్బయ్య తో ఫోన్లో మాట్లాడి డయాలసిస్ కు ఏర్పాట్లు చేయాలని సూచించారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మునగల నారాయణ రెడ్డి, సర్పంచ్ షేక్ బుజ్జి, గోను చంద్రశేఖర్ రెడ్డి, కొట్టె శ్రీను,షేక్ అహమ్మద్, సైదయ్య, ముడియాలా గోపి, షేక్ సత్తార్, రాజారత్నం, తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ ఒక సామాజిక విప్లవం - జెవివి




**ఫిబ్రవరి 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** శివాజీ అంటే కేవలం ఒక మతం కాదని, శివాజీ అంటే సామాజిక విప్లవం అని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్, జిల్లా యూత్ కన్వీనర్ హేమంత్ కుమార్ లు అన్నారు. శివాజీ జయంతి కార్యక్రమానికి ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో హేమంత్ కుమార్ మాట్లాడుతూ నేటి పరిస్థితులలో శివాజీని మనువాద చట్రంలో బంధించారని, కానీ శివాజీ లౌకికవాదని తన రాజ్యంలో అన్ని మతాల వారిని అక్కున చేర్చుకొని అందరిని ఆదరించాడు. శివాజీ బహుజన సామ్రాజ్యాన్ని స్థాపించారని, మహిళలను ఉన్నతంగా గౌరవించి స్త్రీవాదిగా కూడా ప్రసిద్ధి చెందారు. ఈరోజు శివాజీ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ లౌకికవాద భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్లడమే మన ముందున్న కర్తవ్యమని అన్నారు. జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ తన రాజ్యంలో ఉన్న ప్రజలను, ముస్లింలను, రైతులను, మహిళలను, దళితులను, కింద కులాల వారిని గౌరవించారని అన్నారు. జోగినీ వ్యవస్థను వ్యతిరేకించాడు. రైతుల రుణాలపై వడ్డీలు తీసుకోలేదు. శివాజీ స్వరాజ్యంలో అన్ని మతాల వారు అధికారులుగా ఉన్నారని తెలిపారు. శివాజీని స్మరించడం అంటే సర్వమతాలను ఒకటే అని ఒప్పుకోవడమని అన్నారు. లౌకికస్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు డా. మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు చిత్రపటం అందించిన బి యస్ నారాయణరెడ్డి



**బ్రహ్మంగారిమఠం- ప్రజాజ్యోతి ఫిబ్రవరి 19 :** మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణములోని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి అయిన పోల నాగభూషణ్ రెడ్డికి ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటం అందించారు ఫిబ్రవరి 22వ తేదీ అమరత్వం చెందిన రోజు సందర్భంగా గిద్దలూరు తాలూకా బద్వేల్ తాలూకాలో ప్రతి పాఠశాలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ప్రైవేట్ పాఠశాలలకు దాతల సహకారముతో అందిస్తున్నామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు తెలిపారు మొట్టమొదటనే స్వాతంత్రోద్యమానికి పది సంవత్సరాలు ముందు ఆంగ్లేయుల మీద వీరోచితంగా పోరాడి విజయం సాధించిన ఏకైక మగాడు ధైర్యవంతుడు సాహసోపేతుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని ఘనంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో చెప్పుకుంటున్నటువంటి తరుణం ఫిబ్రవరి 22 అంత గొప్ప ధైర్యవంతుడికి తెలుగు రెండు రాష్ట్రాల్లో ఆయన వర్ధంతిని అధికారికంగా జరపాలని దీంతోపాటు భారత ప్రభుత్వం అధికారిక ప్రకటన చేయాలని కోరారు. భారతరత్న ఇచ్చేవరకు పోరాటం చేస్తూనే ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షులు మాలపాటి సత్యనారాయణ రెడ్డి విశ్రాంత ఉపాధ్యాయులు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ మెంబర్ ఎస్ డి ఫరూక్, కోటా సత్యనారాయణ ఎల్ఐసి ఏజెంట్, ఉపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు

# సాగర్ మాల ప్రాజెక్ట్ భూములు నష్టపరిహారం చెల్లించకపోతే శాంతియుతంగా ధర్నా చేస్తాం ....!

### ఎన్ హెచ్ ఎ ఐ ప్రాజెక్ట్ అధికారులు తీరుపై రైతులు ఆగ్రహం....

**ముత్తుకూరు, ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి ) :** నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా,సాగర మాల ప్రాజెక్టు రోడ్డు నిర్మాణానికి సంబంధించి రెండవ విడతలో పంటపాలెం గ్రామపంచాయతీ ఈటూరు బిట్-1 లో రెండు ఎకరాల భూమిని 6 మంది రైతులు కోల్పోవడం జరిగిందని ఎకరాకు 30 లక్షల రూపాయలు చొప్పున 60 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాల్సి ఉండగా ఐదు నెలలు గడిచినా పరిహారం ఊసేలేదని రైతులు నష్టపరిహారం కోసం ప్రాజెక్ట్, అధికారులు చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నామంటూ ఈపూరు బిట్-1 రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సాగర్ మాల ప్రాజెక్ట్ బాధిత రైతులు అధికార పార్టీ బీసీ నాయకులు, తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షుడు తిన్నెలపూడి సిద్దూ ఆధ్వర్యంలో తాసిల్దార్ స్వప్నకు భూములు నష్టపరిహారం కోరుతూ వినతి పత్రం అందజేశారు, భూములు నష్టపరిహారం అందకపో వడంతో తాము అప్పులు బాధలను ఎదుర్కొంటున్నామని తాసిల్దార్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు, రైతుల సమస్యలను తెలుసుకుని ఆమె స్పందించారు, నష్టపరిహారం చెల్లింపులు జాప్యం పట్ల ప్రాజెక్టు అధికారులతో మాట్లాడారు, పరిహారం చెల్లింపులో సాంకేతిక పరమైన సమస్యలు ఉన్నాయని మూడు రోజుల్లో సమస్యను పరిష్కరించి నష్టపరిహారం అందేలా చూస్తామని తాసిల్దార్ స్వప్న రైతులకు భరోసా ఇచ్చారు, అనంతరం సిద్దు రైతులతో కలిసి కార్యాలయం బయట మీడియాతో మాట్లాడారు తాసిల్దార్ హామీ మేరకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు నష్టపరిహారం త్వరగా చెల్లించకపోతే శాంతియుతంగా ధర్నా చేస్తామని సిద్ధూ అధికారులను హెచ్చరించారు. ఈ విషయమై పోలీసు శాఖ అధికారులకు కూడా తక్షణమే తెలియజేస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో రైతులు నాగరాజు, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు



# హెల్మెట్ లేకపోతే జరిమానా కాదు.. కొనుగోలు చేయాల్సిందే!

### జీలుగుమిల్లి ఎస్సై క్రాంతి కుమార్ వినూత్న అవగాహన కార్యక్రమం

**ఫిబ్రవరి.. 19(జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి ) :**మండల కేంద్రంలో పోలీస్ యంత్రాంగం నిబంధనల అమలులో కొత్త పంథాను అనుసరించింది. జీలుగుమిల్లి ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ పరిధిలో హెల్మెట్ ధారణపై గురువారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అయితే, ఈ తనిఖీల్లో హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు కేవలం జరిమానా విధించి వదిలేయకుండా, వారిలో మార్పు తెచ్చేలా ఎస్సై వినూత్న చర్యలు చేపట్టారు.

**అక్కడికక్కడే కొనుగోలు:** హెల్మెట్ లేకుండా పట్టుబడిన వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చి, వారి రక్షణ కోసం అక్కడికక్కడే హెల్మెట్లను కొనుగోలు చేయించారు.

**అవగాహన సదస్సు:** ప్రాణ రక్షణలో హెల్మెట్ ప్రాధాన్యతను వివరిస్తూ ఎస్సై క్రాంతి కుమార్ వాహనదారులకు అవగాహన కల్పించారు.

**కుటుంబ బాధ్యత:** "మీరు క్షేమంగా ఇంటికి వెళ్లడం మీ కుటుంబానికి ముఖ్యం, జరిమానాల కంటే మీ ప్రాణం మిన్న" అని ఆయన హితవు పలికారు."రహదారి ప్రమాదాల్లో తలకు గాయాలవ్వడం వల్లే ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయి. వాహనదారులు పోలీసుల కోసం కాకుండా, తమ సొంత భద్రత కోసం హెల్మెట్ ధరించాలి.



**క్రాంతి కుమార్, ఎస్సై, జీలుగుమిల్లి :**పోలీసుల ఈ వినూత్న చొరవపై స్థానిక ప్రజల నుంచి ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. కేవలం చలాన్లతో సరిపెట్టకుండా, వాహనదారుడితో హెల్మెట్ కొనుగోలు చేయించడం వల్ల భవిష్యత్తులో ప్రమాదాల తీవ్రత తగ్గుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోండి

### - ఏపీజిబి బ్రాంచ్ మేనేజర్ రమణ

**దువ్వూరు, ఫిబ్రవరి 19 ( ప్రజా జ్యోతి ) :** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు సేవలను మండల ప్రజలు వినియోగించుకోవాలని దువ్వూరు బ్రాంచ్ మేనేజర్ ఎస్.రమణ తెలియజేశారు.గురువారం దువ్వూరులోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన పథకం కింద నాలుగు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ రమణ మాట్లాడుతూ మండలంలోని మదిరేపల్లి గ్రామానికి చెందిన అనుగొండ బ్రహ్మయ్య,బుక్కాయిపల్లి చెందిన గొర్ల గంగాదేవి అనువారుపిఎం జె జె బి వై పథకం కింద 436రూపాయలు చెల్లించి ఇన్సూరెన్స్ తీసుకున్నారన్నారు.గొర్ల బాలయ్య యాక్సిడెంట్లో,అలాగే అనుగొండ రంగాదేవి అనారోగ్య కారణాల రీత్యా మృతి చెందడంతో నామిని గా ఉన్నటువంటి వాళ్ళ కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రెండు లక్షల వంతున నాలుగు లక్షల రూపాయలు చెక్కులను అందజేసినట్టు మేనేజర్ తెలిపారు.ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద 436 రూపాయలు చెల్లిస్తే యాక్సిడెంట్ / అనారోగ్య కారణాలు నిత్య సాధారణంగా మరణించిన వారికి ఈ పథకం వర్తిస్తుందన్నారు. అలాగే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన కింద ఏడాదికి 20 రూపాయలు చెల్లిస్తే ఇది కేవలం ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి రెండు లక్షల రూపాయలు ఈ పథకం కింద వస్తుందన్నారు. కావున ప్రజలందరూ ఈ పాలసీలను వినియోగించుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు డిపాజిట్లపై ఆకర్షణీయమైన వడ్డీరేట్లను ఇస్తుందన్నారు.దువ్వూరు శాఖ పరిధిలో ఇప్పటికే వరి కోత మిషన్లకు, ఆటోలకు కార్లకు రుణాలతో పాటు పర్సనల్ లోన్లు, ఓడి లోన్స్చిన్న వ్యాపారస్తులకు రుణాలను విరివిగా అందజేశామన్నారు. ఖాతాదారుల అభివృద్ధి లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ బీవీఎస్ దుర్గ,బ్యాంక్ సిబ్బంది ప్రతాప్,మహబూబ్ పీరా పాల్గొన్నారు.





## శివాలయంలో ఘనంగా అన్నసమారాధన పాల్గొన్న బిజెపి నాయకులు

### కోసూరి నరేష్ బిజెపి బుట్టాయిగూడెం మండల అధ్యక్షులు.

### బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా కార్యదర్శి వంకా కాంచనమాల



**పోలవరం ప్రతినిధి ఫిబ్రవరి.. 19..( ప్రజాజ్యోతి) :** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం, బుట్టాయిగూడెం మండల కేంద్రంలోని శివాలయంలో అన్నసమారాధన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. స్థానిక భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ( బిజెపి) నాయకులు ప్రత్యేక అతిథులుగా విచ్చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా కార్యదర్శి వంకా కాంచనమాల పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలోకోసూరి నరేష్ బిజెపి బుట్టాయిగూడెం మండల అధ్యక్షులు. బిజెపి పార్టీ వివిధ విభాగాల నాయకులు మరియు కార్యకర్తలు.స్థానిక గ్రామ పెద్దలు మరియు అధిక సంఖ్యలో భక్తులు.శివనామ స్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణంలో, వచ్చిన భక్తులందరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. పార్టీ శ్రేణులు మరియు గ్రామస్తుల సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## బి.మఠం మండలంలో జరిగిన దళిత యువకులను హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

### - రాష్ట్ర అధికార ప్రతినిధిదుడు రామకృష్ణ మాదిగ



**దువ్వూరు,ఫిబ్రవరి 19,(ప్రజా జ్యోతి ) :** జంట హత్యలను విచారించడానికి ప్రత్యేక ధర్యాప్తు సంస్థను ఏర్పాటు చేయడం తో పాటు దీ. మఠం మండలానికి చెందిన ఎస్ఐ ని సస్పెండ్ చేయాలని అభినవ అంబేద్కర్, మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల అనంతరం,దువ్వూరు మండల కేంద్రం లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధులు గా హాజరైన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధిదుడు రామకృష్ణ మాదిగ మాట్లాడుతూ బి.మఠం లో ఈ నెల 5 న జరిగిన దళిత యువకుల మరణాలు అనుకోకుండా జరిగినవి కావని ఉద్దేశ పూర్వకంగానే సతీష్, ఓబులేసు లను హత్య చేసారని స్పష్టం చేశారు.మోకాళ్ళ లోతు నీళ్లలో ఈత వచ్చిన యువకులు ప్రమాదావశాత్తు చనిపోవడం జరగదని సతీష్, ఓబులేసు ప్రేమ వ్యవహారం కారణంగా పథకం ప్రకారమే హత్య చేశారని.ఈ విషయం లో స్థానిక ఎస్ఐ నిర్లక్ష్య పూరితంగా వ్యవహరించడం తో పాటు కేసు ను కూడా తప్పు దోవ పట్టించాలని చుసిన నేపథ్యంలో స్థానిక ఎస్ఐ ని వెంటనే సస్పెండ్ చేసి సీఐ ని కేసు విచారణ నుండి తప్పించి ప్రత్యేక దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేసి విచారంచాలని డిమాండ్ చేశారు.ఈ కేసు విషయం లో న్యాయం జరిగే వరకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వం లో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో విహెచ్పియస్ రాష్ట్ర అధ్యక్షులు అన్నెం చిన్న సుబ్బయ్య యాదవ్,ఎంఎస్పి కడప జిల్లా అధికార ప్రతినిధి మాతయ్య మాదిగ,ఎంఎస్పి ప్రొద్దుటూరు నియోజకవర్గం నాయకులు ఆవల రాజ మాదిగ,అంకి రెడ్డి,రమణ, సుబ్బారాయుడు,శెంగులింగ,రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 65 సంవత్సరాలు దాటిన సీనియర్ జర్నలిస్టులకు కూటమి ప్రభుత్వం 5వేలు పెన్షన్ మంజూరు చేయాలి.

-సీనియర్ జర్నలిస్ట్ సుబ్బారావు



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి న్యూస్ :** ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో 65 సంవత్సరాలు దాటిన సీనియర్ జర్నలిస్టులకు కూటమి ప్రభుత్వం నెలకు 5 వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆళ్లగడ్డ తాలూకా సీనియర్ జర్నలిస్టులు కె.పి.వి. సుబ్బారావు కూటమిప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం లో సీనియర్ జర్నలిస్టులు గత 50 సంవత్సరాలు వివిధ ప్రముఖ దిన పత్రికలలో పనిచేసి ప్రజా సమస్యలను ప్రభుత్వాలు ,పాలకులు,ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకొని వెళ్ళి పరిష్కరించడానికి తమ వంతు బాధ్యత తీసుకొనికృషి చేసి నిరాడంబరమైనజీవితం గడుపుతున్నారు. అంతేకాక వయో భారం వల్ల వివిధ అనారోగ్య సమస్యలతో కొట్టి మిట్టాడుతున్నారు. చాలా మందికి మధు మేహాము, బి.పి. ఇతర జబ్బులతో చాలా ఇబ్బంది పడుతున్నారు . చాలామంది జర్నలిస్టులు వత్తిడి వల్ల గుండె జబ్బులతో చనిపోయిన వారు కూడా ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వ నేతలు , ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ బాబు 65 సంవత్సరాల సీనియర్ జర్నలిస్టుల కుటుంబ ఇబ్బందులనుసానుభూతితో పరిశీలించి సీనియర్ జర్న లిస్టులందరికీ తగిన న్యాయం చేయాలని ఆయన కోరుతున్నారు. నిత్యం అనేక ఒత్తిడులకు గురి అయి చివరి దశలో అలసి సొలసి పోయి దీర్ఘ కాలిక ఆరోగ్య సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇటీవల నంద్యాలలో ఒక సీనియర్ జర్నలిస్ట్ మాదాల శ్రీనివాసులు గుండె జబ్బుతో కోలుకోలేక మృతి చెందారన్నారు. గుండె నొప్పి రాగా నంద్యాల ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చూపించుకుంటే వెంటనే హైదరాబాద్ కు తీసుకొని వెళ్ళమని చెప్పితే అక్కడ ఆర్థిక ఇబ్బందులతో చికిత్స పొందుతూ సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ మృతి చెందారని ఆయన అన్నారు.కావున కూటమి ప్రభుత్వ నేతలు సీనియర్ జర్నలిస్టులకు ఒక ఆర్థిక భరోసా కల్పించటానికి ప్రతి నెల 5000 రూపాయలు మంజూరు చేస్తే ఆ డబ్బులతో మందులు ,మాత్రలు కొనుక్కోవడానికి వీలుంటుందని ఆయన అన్నారు. చాలా మంది సీనియర్ జర్నలిస్టులు బయటికి చెప్పుకోలేక అప్పులు చేసి దుర్భరమైన జీవితాలను గడుపుతు న్నారని కూడాఆయన తెలిపారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియా కూడా సీనియర్ జర్నలిస్ట్ లకు పెన్షన్ మంజూరుకు కృషి చేయాలని కూడా ఆయన కోరడం జరిగింది.

# 22న రాష్ట్రస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికలు

**ఫిబ్రవరి 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** కడప జిల్లాలో రాష్ట్రస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొనే క్రీడాకారుల ఎంపికలు ఈ నెల 22న నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సుబ్బరాయుడు గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. కడప జిల్లా మున్సిపల్ స్టేడియంలో ఆదివారం ఉదయం 9 గంటలకు ఎంపిక పోటీలు ప్రారంభం కానున్నాయని వారు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హులైన పారా క్రీడాకారులను ఈ ఎంపికల ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ముందస్తుగా నమోదు చేసుకోవాలని సూచిస్తూ, క్రింది ఫోన్ నంబర్లకు సంప్రదించాలని కోరారు. 9000672017 ,9963194010 అన్ని పారా క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# నాకు ప్రాణహాని కుటుంబ సభ్యుల నుండే..మీడియాతో లీలా మాధురి

--రక్షణ కల్పించాలంటూ గోడు వినిపించిన బాధితురాలు

-- ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

--హోం మంత్రి అనిత న్యాయం చేయాలంటూ వేడుకోలు



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ) :** నా కుటుంబ సభ్యుల నుండి నా ప్రాణానికి రక్షణ కల్పించాలంటూ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం లంపకలోవ గ్రామానికి చెందిన కిలాడి లీలా మాధురి మీడియా ముందు ఆవేదన వెల్లబుచ్చింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా కుటుంబ సభ్యులు నేను ఎంత చెప్పినా వినకుండా ఇష్టం లేని వివాహం బలవంతంగా చేశారని,నా పెళ్లికి ముందే వేరొక వ్యక్తిని నేను ప్రేమించానని,నన్ను పెళ్లి చేసుకున్న దుర్గాప్రసాద్ కు పెళ్ళికి ముందే నాకు ఇష్టం లేదని చెప్పినా వినకుండా నన్ను వివాహం చేసుకున్నాడని తెలిపింది.పెళ్లి జరిగిన తరువాత నన్ను పెళ్లి చేసుకున్న దుర్గాప్రసాద్ నన్ను,మానసికంగా,శారీరకంగా హింసిస్తూ,చంపడానికి ప్రయత్నించాడని ఆవేదన వ్యక్తం చేసింది.తను కట్టిన తాళితో నా మెడకు ఉరి తాడులా బిగించాడని వాపోయింది.తుని సమీపంలో రైల్వే ట్రాక్ దగ్గరకు తీసుకెళ్లి చంపబోయాడని కన్నీటి పర్యంతమైంది.దిక్కు తోచని స్థితిలో ప్రాణ భయంతో నా అంతట నేనే బయటికి వెళ్లిపోయానని,నన్ను ఎవరూ తీసుకెళ్లలేదని మీడియాకి తెలిపింది.నా కుటుంబ సభ్యులు కూడా నన్ను ఇష్టం లేని కాపురం చేయాలని బలవంతం చేస్తున్నారని,దిక్కుతోచని స్థితిలో ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్లో నాకు,నా ప్రాణానికి రక్షణ కల్పించాలని ఫిర్యాదు చేశానని తెలిపింది.నాకు న్యాయం జరిగేలా చూడాలని హోం మంత్రి అనితని కూడా చేతుల జోడించి ప్రార్థిస్తున్నానంటూ మీడియా ముఖంగా కోరింది.

# ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి




**కాకినాడ జిల్లా :ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి మొత్తం 8 చెక్కులు మంజూరు చేశారు.ఈ మొత్తాన్ని వైద్య చికిత్స కోసం అధికంగా ఖర్చు చేసిన పేద,మధ్యతరగతి కుటుంబాలకు అందజేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవసరమైన సమయంలో పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని వారు తెలిపారు.ఎంపీ సానా సతీష్ బాబు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నన్నారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి,ఎంపీ పిఏ గౌరీ శంకర్,తెలుగుదేశం పార్టీ నాయకురాలు మీసాల సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో క్రీడలను ప్రోత్సహిస్తున్న జమాల్ ఖాన్

క్రికెట్ విజేత క్రీడాకారులకు

జే కే సి చైర్మన్ జమాల్ ఖాన్ విజేతలకు75 వేల రూపాయలు బహుకరణ.




**చింతూరు ఫిబ్రవరి 19. ప్రజా జ్యోతి :** మండలంలోని కారం గూడెం గ్రామంలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలలో 45 చెట్లు పాల్గొన్నాయి. చివరిగా చింతూరు రామన్న పాలెం జట్లు తలపడ్డాయి.చింతూరు జట్టు రామపాలెం జట్టుపై 40 పరుగుల తేడాతో ఆల్ అవుట్ చేసి విన్నర్స్ గా నిలిచింది. రామన్నపాలెం కు చెందిన జట్టు రన్నర్స్ గా నిలిచింది. ఈ జట్టులో మేన్ అఫ్ ది డే మ్యాచ్ గా విజయ్ అనే క్రీడాకారుడు కు దక్కింది.ఈ సందర్భంగా జే కే సి చైర్మన్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ క్రీడలు యువతను ఉత్తేజపరస్తాయని క్రీడల్లో విలువైన ఆరోగ్య విలువలు దాగి ఉన్నాయి అన్నారు. ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో ఆటలను ఆడి ఉన్నత స్థాయిలకు ఎదగాలని ఉన్న ఊరు కన్నవారి పేరు నిలబెట్టాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు.విన్నర్స్ గా సత్తా చాటిన చింతూరు క్రీడాకారులకు జమాల్ ఖాన్ చేతుల మీదుగా తన ట్రస్ట్ నుండి 50 వేల రూపాయలు విన్నర్స్ కప్పును కూడా అందజేశారు. రన్నర్స్ గా పరుగుల పందెంలో విశిష్ట ప్రతిభను కనబరిచిన రామన్నపాలెం క్రీడా జట్టుకు జమాల్ ఖాన్ రెండవ నగదు బహుమతిగా 25వేల రూపాయలను అందజేసి ట్రోఫీ కప్పును కూడా తన చేతుల మీదుగా అందజేసి ఓటమి గెలుపుకు నాంది పరుకుతుందని ఓడిన ప్రతి వారు నిరాశ పడకుండా ప్రయత్నం చేయడమే గెలుపు లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు ట్రస్ట్ సభ్యులు ఎస్ కే రియాజ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో తోలాపి గ్రామం

– కూటమి ప్రభుత్వ హయంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** చరిత్ర కలిగిన గ్రామంగా పేరొందిన తోలాపి గ్రామం మరోసారి అభివృద్ధి దిశగా అడుగులు వేసింది. విద్యా ,ప్రణాళికల అమలు ,ప్రజల భాగస్వామ్యం వంటి రంగాల్లో చుట్టుప్రక్కల గ్రామాలకు ఆదర్శంగా నిలిచిన ఈ గ్రామంలో దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్డు సమస్యకు పరిష్కారం లభించింది. పాత పంచాయతీ పరిధిలో ప్రధాన వీధిలో ఎన్నో సంవత్సరాలుగా సరైన సీసీ రోడ్డు నిర్మాణం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో బురద , ఎండాకాలంలో దుమ్ముతో బాధపడుతూ గ్రామస్తులు ఇబ్బందులు పడేవారు. రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్,మాజీ పి. ఏ.సి.ఎస్ అధ్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ సారథ్యంలో స్థానిక నాయకుల సహకారంతో రోడ్డు పనులకు గురువారం నాడు శంకుస్థాపన చేశారు. దీంతో గ్రామస్తులు తమ సమస్యను పరిష్కరించడంతో హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల వరప్రసాద్ , ఏపిబిజెపి ప్రవాస్ యోజన సభ్యులు కేవీ రమణ , సీనియర్ న్యాయవాది నరసింహ స్వామి పాల్గొన్నారు.

# రహదారి భద్రతా నియమాలు పాటించండి

ప్రమాదాలను నివారించండి ఎస్సై రమేష్



**చింతూరుఫిబ్రవరి 19ప్రజాజ్యోతి :** రహదారి భద్రత నియమాలు పాటించి, ప్రమాదాలను నివారించాలని చింతూరు ఎస్సై రమేష్ ఆటో డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ మేరకు చింతూరు పోలీస్ స్టేషన్ ఎదుట వాహన యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే పట్టుపడితే జైలు కి వెళ్లాల్సి ఉంటుందని పేర్కొన్నారు.అలాగే లైసెన్సు లేకుండా వాహనాలు నడపటం చట్టరీత్య నేరమన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని కోరారు. 18 సంవత్సరాలు లోపు పిల్లలకు ద్విచక్ర వాహనాలు, ఫోర్ నాలుగు చక్రాల బళ్ళు ఇచ్చుట చట్టరీత్య నేరమని అలా ఇస్తే తల్లిదండ్రులే శిక్ష అర్హులవుతారు అన్నారు. ద్విచక్ర వాహనాలపై ఇద్దరికి మించి ప్రయాణం చేయరాదన్నారు. ఆటో, జీపు మరే ఇతర వాహనాల్లోనైనా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. ఘాట్ రోడ్ లో మలుపుల వద్ద నెమ్మదిగా వెళుతూ హారన్ మోగించి నడిపించాలని తెలిపారు. వాహనాలు అతివేగంగా నడిపి ప్రమాదాలకు గురికా వద్దని ఉద్బోధ చేశారు. సిగ్నల్ లైట్లను గమనించి డ్రైవ్ చేయాలన్నారు. ఈ నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని లేనిచో కేసులు తప్పవని సున్ని సితంగా హెచ్చరించారు

# ఇన్సెక్టిసైడ్స్ (ఇండియా) లిమిటెడ్ కంపెనీ ప్రతి నిధుల ఆధ్వర్యంలో (ప్రొడక్ట్ స్టేవర్డ్ షిఫ్ డే)






**దువ్వూరు,ఫిబ్రవరి 19,(ప్రజా జ్యోతి ) :** దువ్వూరు మండలం నీలాపురం గ్రామం నందు జరిగిన ఇన్సెక్టిసైడ్స్ (ఇండియా)లిమిటెడ్ కంపెనీ ప్రతి నిధులు (ప్రొడక్ట్ స్టేవర్డ్ షిఫ్ డే)నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు పురుగు మందులు వాడు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి రైతులకు తెలియజేశారు.రక్షణ కల్పించే వస్త్రాలను ధరించాలి.గాలి వీచే దశలోనే పిచికారి చేయాలి.పిచికారి చేసే టప్పుడు తినడం ,త్రాగడం చేయకూడదు ప్రమాదవ షాత్తు విష ప్రభావం కలిగితే ప్రాథమిక చికిత్స చేసుకొని డాక్టర్ ను సంప్రదించాలని సూచించారు,ఈ కార్యక్రమంలో రైతు సోదరులు, కడప జిల్లా కంపెనీ ప్రతి నిధులు సురేష్ బాబు,నారాయణ రెడ్డి ,నరసయ్య,అమరేశ్వరుడు,మిగత ప్రతి నిధులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**హోళగుంద ఫిబ్రవరి 19, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల కేంద్రమైన హోళగుంద లోని స్థానిక చత్రపతి శివాజీ సర్కిల్ నందు చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చిదానంద, సింగల్ విండో డైరెక్టర్ ఏ ఈ ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీగా ఖ్యాతి పొందిన శివాజీ రాజే భోంస్లే (ఫిబ్రవరి 19, 1627౹౹1ం – ఏప్రిల్ 3, 1680) పశ్చిమ భారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించారన్నారు. తెలుగు సంవత్సరం,1674 సంవత్సరం, హిందూ నెల జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి నాడు ఛత్రపతి శివాజీ పట్టాభిషేక వార్షికోత్సవం జరిగిన సందర్భంగా హిందూ సామ్రాజ్య దివాస్ గా జరుపుకుంటారు అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు

# వయోజనులు నూరు శాతం అక్షరాస్యత సాధించాలిజిల్లా వయోజన విద్య ఉప సంచాలకులు వెంకటసుబ్బారెడ్డి.



**బ్రహ్మంగారిమఠం – ప్రజా జ్యోతిఫిబ్రవరి 19 :** వయోజనులను అక్షరాసులుగా చేయడమే ఉల్లాస్ కార్యక్రమ ముఖ్య లక్ష్యం అని జిల్లా వయోజన విద్య ఉప సంచాలకులు వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన బ్రహ్మంగారిమఠంలో ఎంపీడీఓ రామచంద్రారెడ్డి తో కలిసి ఉల్లాస్ కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం 2029 నాటికి వయోజనులు అందరిని అక్షరాసులుగా మార్చడమేనన్నారు. అక్షరాస్యత తో ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, వాణిజ్య నైపుణ్యాలు, ఆరోగ్య సంరక్షణ, కుటుంబ సంచలనం వంటి జీవిత నైపుణ్యాలు నేర్పబడతాయని తెలిపారు. ఈనెల 28వ తేదీన ఎఫ్ ఎల్ ఎన్ ఏ ప్రీ ఫైనల్ పరీక్ష, మార్చి 29వ తేదీన ఎఫ్ ఎల్ ఎన్ ఏ ఫైనల్ పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. అనంతరం వారు ఉల్లాస్ అక్షర ఆంధ్ర గోడపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి నరసయ్య, వెలుగు ఏపిఎం సుబ్బరాయుడు, ఉపాధి ఏపీఓ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండగ సందర్భంగా దర్గాలో ప్రత్యేక అలంకరణలు



**హోళగుంద, ఫిబ్రవరి 19, ప్రజా జ్యోతి న్యూస్** – మండల పరిధిలోని ఎల్లార్తి లో వెలసిన ప్రసిద్ధిగాంచిన షాషావలి,షేక్షావలి దర్గా కు రంజాన్ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దర్గా నిర్వాహకులు షేక్షావలి షాషావలి దర్గాలకు ప్రత్యేక అలంకరణలు చేశారు. భక్తులకు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు చేపట్టారు. రంజాన్ పండగ ఉపవాస దీక్షల సందర్భంగా దర్గా నిర్వాహకుడు షాపీర్ ఖాన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు , సహేరి, ఇఫ్తియార్ విందు ఏర్పాటు చేశారు. ఎల్లార్తి దర్గాకు వచ్చే భక్తులు అన్నదానాలను స్వీకరించాలని కోరారు. భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

# అరణ్యంలో ప్రసవం చేసిన అంబులెన్స్ సిబ్బంది!..

## అద్భుతం!..



**వి.ఆర్.పురం ఫిబ్రవరి19(ప్రజాజ్యోతి) :** పోలవరం జిల్లా,వరరామ చంద్రాపురం, మండలంలోని దర్భలంక గ్రామంలోని ముచ్చిక లక్ష్మి 22,(భర్త రాముడు) అనే మహిళకు పురిటి నొప్పులు రావడంతో 108కి ఫోన్ చెయ్యగా వరరామచంద్రా పురం 108 సిబ్బంది హుటా హుటిన సుమారుగా15 కిలోమీటర్లు దూరంలో రోడ్డుమార్గంలేని అడవిలోఉన్న ఆగ్రామానికి చేరుకున్నారు.అక్కడి నుండి లక్ష్మి, ఇంటికిదారి లేకపోవడంతో సుమారు 3 కిలోమీటర్లు కాలి నడకకన లక్ష్మిఇంటికి చేరుకొని ఆమెను జెట్టిమీద అంబులెన్స్ వరకునడకదారిలో మోసుకొని వచ్చారు. అనంతరం అంబులెన్స్ లో హాస్పటిల్ కి తీసుకొని వెళ్తూ ఉండగా మార్గమధ్యలో నొప్పులు ఎక్కువ అవ్వడంతో ఈ.ఎం.టి నవీన్, ఆశావర్కర్ సుబ్బలక్ష్మి, మోహన్ సహాకారంతో డెలివరీ చెయ్యడం జరిగింది.లక్ష్మీ మగ బిడ్డకు జన్మనిచ్చింది.తల్లి,బిడ్డ క్షేమంగా ఉన్నారు.వారిని రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అడ్మిట్ చెయ్యడం జరిగింది.అంతా హ్యాపీ.

# డిఎస్పి ప్రమోద్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ కార్యక్రమం



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి న్యూస్ :** అహోబిలం క్షేత్రంలో శుక్రవారం నుండి జరిగే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గురువారం సాయంత్రం దిగువ అహోబిలంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద పోలీసులు మాకు డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ ఆధ్వర్యంలో విపత్కర పరిస్థితుల్లో భక్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రద్దీ సమయంలో తొక్కిసలాట జరిగినప్పుడు, ఊపిరాడకు అపస్మారక పరిస్థితికి చేరుకొని ఉన్న వ్యక్తికి సిపిఆర్ చేసే విధానాన్ని భక్తుల కళ్ళకు కట్టినట్లు చూపించారు. అలాగే అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఎలా తప్పించుకోవాలి అనే వాటి గురించి తెలియజేయడం జరిగింది.

# శెట్టిబలిజ కుల ధ్రువీకరణలో ఏకరీతి తీసుకురావాలి.

## ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ స్పందించాలని చిట్టిబాబు విజ్ఞప్తి.



**పాలకొల్లు ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా శెట్టిబలిజ కులస్తులకు కుల ధ్రువీకరణ పత్రాల విషయంలో ఏకరీతి ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ విభాగం సంయుక్త కార్యదర్శి మామిడిశెట్టి చిట్టిబాబు కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణ, గుంటూరు, విశాఖపట్నం జిల్లాల్లో శెట్టిబలిజ కులస్తులు బీసీ–బి వర్గానికి చెందిన వారిగా గుర్తింపు పొందుతున్నారని తెలిపారు. అయితే రాయలసీమ ప్రాంతాల్లో జీవనోపాధి కోసం స్థిరపడిన శెట్టిబలిజ కుటుంబాల పిల్లలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఓసీగా ఇవ్వడం జరుగుతుండటం తీవ్ర అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.ఇది చట్ట విరుద్ధమని పేర్కొన్న ఆయన, రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధంగా శెట్టిబలిజ కులస్తులకు బీసీ–బి కేటగిరీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమస్యపై శాసనసభలో చర్చించి పరిష్కారం తీసుకురావాలని మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అలాగే ఈ అంశంపై ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ కూడా స్పందించి శెట్టిబలిజ సమాజానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని చిట్టిబాబు విజ్ఞప్తి చేశారు.

# ప్రారంభమైన పవిత్ర రంజాన్ మాసం ఈ సందర్భంగా కంబదూరు జామియా మజీద్ లో ఉపవాస దీక్షను విరమిస్తున్న ముస్లిం సోదరులు..

**కంబదూరు ఫిబ్రవరి19: (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం నెలవంక బుధవారం రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో కనిపించినందున రంజాన్ మాసం ప్రారంభమైందని మత పెద్దలు తెలిపారు. గురువారం పవిత్ర రంజాన్ మాసం తొలి ఉపవాస దీక్షలు(రోజా) ప్రారంభం అయ్యాయి కంబదూరు మండల కేంద్రం నందు ఉన్న జామియా మసీదులో తొలి ఉపవాస దీక్షను పిల్లలు పెద్దలు అందరూ కలిసి వారు తెచ్చిన పండ్లు పలహారాలు ఒకరికి ఒకరు తినిపించుకొని సాయంత్రం 6:30 నిమిషాలకు కఠిన ఉపవాస దీక్షను(ఇఫ్తార్) విరమించారు. ఈ సందర్భంగా పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం అనంతరం ఇషా నమాజ్ అనంతరం20 రకాత్ లతో కూడిన ప్రత్యేక తరావి నమాజు ను చదవడం ప్రారంభించారు. ఈ ప్రత్యేక తరావి నమాజులో ముస్లింల పవిత్ర గ్రంథం అయిన ఖురాన్ ను కంఠస్థం చేసిన హాఫీస్ ఏ ఖురాన్ మౌలీలు తరావి నమా జు లో విని ఎ స్తారు. రంజాన్ మాసంలో సూర్యోదయానికి ముందు (సేహరి) ఆహారం తీసుకోవడాన్ని ముగించి, సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత (ఇఫ్తార్) తో కఠిన ఉపవాసాన్ని ముగిస్తారు. రంజాన్ మాసంలో ముస్లింలు తమ సంపాదనలో కొంత భాగాన్ని జకాత్, రూపంలోను ఫిత్రా రూపంలో పేదలకు దానధర్మాలు చేస్తారు.



# శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ జాతరలో భక్తులకు -విశ్వవిందు పరిషత్ కార్యక్రమంలో 32 మంది సభ్యులు

## -అభినందించిన ఎస్సై శోభ ఆలయ చైర్మన్ సోడా వెంకటేశ్వర్లు



**లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి :** ఏడాదికి ఒకసారి జరిగే గంగమ్మ దేవత జాతరకు,లక్షలాది మంది భక్తులు తరలి రావడంతో అశేష భక్తజన సందోహంతో జాతర ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. బుధవారం ప్రారంభమైన గంగమ్మ దేవత జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో దారులన్నీ జాతర వైపే కదిలాయి. దీంతో ఒక్కసారిగా గంగమ్మ దేవత జాతర జన జాతర గ మారింది. వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణలో శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతూ దర్శనమిచ్చిన అనంతపురం గంగమ్మ దేవత ను భక్తులు కరుణించి కాపాడు అమ్మ అంటూ మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో బుధవారం 18.19 తేదీలలో ఈశ్వవిందు పరిషత్ సేవా కార్యక్రమంలో రాయచోటి విభాగంలో 32 మంది సభ్యులు షిఫ్ట్ వారి కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది అనంతరం ఆలయ ప్రాంగణంలో వచ్చిన భక్తులకు మజ్జిగ .ప్యాకెట్లు. వాటర్ బాటిల్ అందజేశారు.సేవా కార్యక్రమంలో వృద్ధులకు. పిల్లలకు .పెద్దలకు సహాయ సహకారంతో అందరినీ పలకరించుకుంటూ అభినందించుతూ క్యూ లైన్ లో ఉన్న భక్తులందరికీ ఏర్పాట్లలో శక్తి మేరకు సేవా కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది .ఈ కార్యక్రమంలో ఎస్సై శోభ సోడా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గంగరాజు మాస్టారు మృతి తీరనిలోటు



**బుట్టాయగూడెం ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):**–గంగరాజు మాస్టారు అకాల మరణం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తీరని లోటని పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు.మండలం కోట నాగవరం పంచాయతీ మెట్టగూడెం గ్రామానికి చెందిన మొడియం గంగరాజు మాస్టర్ ఇటీవల మరణించినారు.గురువారం మెట్టగూడెంలో గంగరాజు దశదిన కర్మకు రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎటిఎ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు జలగం రాంబాబు,పరిమి రాంబాబు, కొనే శ్రీను,సాధనల బూసిబాబు, బచ్చల వెంకటేశ్వరరావు,పోసి బాబు తదితరులు పాల్గొన్నారు.

# మార్టూరులో పీపీపీ, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై సమీక్ష సమావేశం

## పాల్గొన్న ఆర్డీవో గ్లోరియా



**బాపట్ల ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వాసుదేవ ఆదేశాల మేరకు మార్టూరు మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బాపట్ల ఆర్డీవో మేడం పీపీపీ (పీపీపీ) మరియు యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తహసీల్దార్ పి, ప్రశాంతి, ఎంపీడీఓ, మండల స్థాయి శాఖాధికారులు, గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా చేరేలా డేటా సక్రమంగా నమోదు చేయాలని, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆర్డీవో మేడం సూచించారు.పీపీపీ విధానంలో ప్రజలకు అందుతున్న సేవలపై అవగాహన కల్పించాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా సమగ్ర సమాచారం సేకరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆర్డీవో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో

# వైసీపీ నాయకులు కొండపల్లి అప్పారావుకు మురళీకృష్ణంరాజు పరామర్శ





**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** శంఖవరం మండలం అన్నవరం గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకులు కొండపల్లి అప్పారావును ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణ రాజు గురువారం పలకరించారు.కొండపల్లి అప్పారావు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆరోగ్యం బాగోలేని కారణంగా ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న మురళీకృష్ణంరాజు అప్పారావును పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దడాల సతీష్,వైస్ సర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు ,తాటిపాక కృష్ణ ,వార్డు నెంబర్ గంపల సత్తిబాబు, పలివెల కొండలరావు,ఎంఎస్,కొల్లు గణేష్ ,పలివెల ఈశ్వర్ రావు ,గంపల జయ గంగరాజు,కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు,దాడి పుత్రయ్య ,జువ్వల రాజు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అన్నవరంవాగుపై వంతెన నిర్మాణంసాధ్యమేనా?



**వి.ఆర్.పురం,ఫిబ్రవరి19(ప్రజా జ్యోతి)**వందలమంది గొంతుక నుండి వినిపించేఏకైక మాట!అన్నవరంవాగుపై,వంతెననిర్మాణం సాధ్యమేనా?అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.మళ్లీ4 నెలల్లో వర్షాలు.ఇప్పటికిప్పుడు పనులు మొదలెట్టినా,అన్నీసవ్యంగా జరిగితే బొటాబొటిగా పూర్తిచేసే అవకాశాలు ఉన్నాయి.మరి పనులు మొదలైయ్యే అవకాశాలు ఎక్కడా కనిపించడంలేదు.కొత్త విషయంఏమిటంటే?పాతవంతెన స్థానంలో కొత్త వంతెన పునాదులు తీస్తామనే పేరుతో పొక్లెయిన్ తో హడవుడి చేశారు.పాత ఇనుము అమ్ముకోవడానికి వచ్చారా?అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.కృంగినపాత వంతెనపునాధుల్లో పాతఇనుప రాడ్స్ తీయడంవల్లే తాత్కాలికంగా నిర్మించిన చఫ్తా కూలిందనే వాదనలు వినిపిస్తున్నాయి.సరే ఏదిఏమైనా నూతన వంతెననిర్మాణం ఎప్పుడు చేస్తారనే మండల ప్రజలు కోరుతున్నారు.కొత్తవంతెన నిర్మాణంకోసం వచ్చినకాంట్రాక్టర్ ఏమయ్యారో?అర్థంకాక మండల వాసులు తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు.ముమ్మాటికీ పొక్లెయిన్ తో తీయడంవల్లే చఫ్ట్ కూలిందని,అలా పొక్లెయిన్ తో పని నిర్వహించిన కాంట్రాక్టర్ ఇప్పుడు ఏమైయ్యాడనిమండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాం

- ఎమ్మెల్యే అమిలినేని.

రాయయలసీమ ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి భరోసా.

ఆర్డిటి సంస్థకి అండగా ఉంటాం చంద్రబాబు హామీ.



**కళ్యాణదుర్గం డివిజన్ ఇంఛార్జి : ఫిబ్రవరి 19,(ప్రజా జ్యోతి).** అనంతపురం జిల్లాలో ప్రజలకు విస్తృత సేవలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థ ఎఫ్సిఆర్ఏ రెన్యువల్ విషయంలో జరుగుతున్న తీవ్ర ఆలస్యాన్ని జిల్లా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు.గురువారం మధ్యాహ్నం అసెంబ్లీలోని ముఖ్యమంత్రి ఛాంబర్ లో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు,ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు,ఎమ్మెస్ రాజులు కలసి ఈ మేరకు విన్నవించారు.ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణ విషయంలో తీవ్ర జాప్యం కారణంగా ఆర్డిటి సంస్థకు నిర్వహణ కష్ట సాధ్యంగా మారిందని వివరించారు.సంస్థ నిర్వహణ కోసం కొన్ని ఆస్తులను విక్రయించాలని ఇప్పటికే నిర్ణయం తీసుకోవడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వంతో చర్చించి త్వరగా ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరించేలా చూడాలని విన్నవించారు.ముఖ్యమంత్రి శుక్రవారం ఢిల్లీ పర్యటన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు.ప్రజా ప్రతినిధుల విన్నపం మేరకు ముఖ్యమంత్రి స్పందిస్తూ,ఆర్డిటికి అండగా ఉంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.ఇప్పటికే చాలాసార్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లామని సీఎం.గుర్తు చేశారు.ఈ విషయంపై ఢిల్లీ పెద్దలతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఈ క్రమంలో ఆయన భరోసా కల్పించారు.

## రచ్చబండ ను విజయవంతం చేయండి - తలారి రంగయ్య.





**కళ్యాణదుర్గం డివిజన్ ఇంఛార్జి : ఫిబ్రవరి 19,(ప్రజా జ్యోతి). :** కళ్యాణదుర్గం పట్టణంలోని వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో సమన్వయ కర్త మాజీ ఎంపి రంగయ్య ఆధ్వర్యంలో మున్సిపాలిటీ నాయకులతో కీలక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అనంతపురం మాజీ ఎంపీ.కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య మాట్లాడుతూ,ఈనెల 22వ తేదీన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన 'రచ్చబండ' కార్యక్రమాన్ని పట్టణంలోని అన్ని వార్డుల్లోనూ ఘనంగా నిర్వహించి,విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మున్సిపాలిటీ పరిధిలోని నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రజల వద్దకు వెళ్లాలని ఆయన సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూనే,స్థానిక సమస్యలను తెలుసుకోవడమే ఈ రచ్చబండ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దొడగట్ట నారాయణ,మున్సిపాలిటీ అబ్జర్వర్ సోమనాథ్ రెడ్డి,కన్వీనర్ ఐ.సుధీర్,జిల్లా అధికార ప్రతినిధి గోపారం శ్రీనివాసులు,యూత్ వింగ్ అధ్యక్షులు చరణ్,మున్సిపాలిటీ విభాగం అధ్యక్షులు మురళి,యూత్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి రామాంజినేయులు యాదవ్,మాజీ మునిసిపల్ చైర్మన్ తలారి రాజ్ కుమార్,దొడగట్ట బసవరాజు,కౌన్సిలర్లు మున్సిపాలిటీ వైసీపీ ప్రజాప్రతినిధులు,ముఖ్య నేతలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవిశ్రాంత కృషితో ఆరేళ్లు పూర్తి చేసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ




**బాపట్ల ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** : బాపట్ల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బాధ్యుడిగా బాధ్యతలు స్వీకరించి ఆరేళ్లు పూర్తి చేసుకున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ రాజు రాజకీయ ప్రస్థానం స్థానికంగా చర్చనీయాంశమైంది. 2020 ఫిబ్రవరి 19న పార్టీ అధిష్టానం ఆయనను నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించింది.నియామకానికి ముందే పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ నరేంద్ర వర్మ పనిచేశారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలతో అనుబంధం పెంచుకుంటూ నియోజకవర్గంలో పార్టీకి బలమైన పునాది వేయడంలో కీలక పాత్ర పోషించినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.2022 డిసెంబర్ 9న బాపట్లలో జరిగిన సభలో నారా చంద్రబాబు నాయుడు ఆయనను పార్టీ అభ్యర్థిగా ప్రకటించడంతో కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. 2024 ఎన్నికల్లో సుమారు 27 వేల పైచిలుకు మెజార్టీతో విజయం సాధించి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.ప్రస్తుతం నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

## అనంతపురము శ్రీ గంగమ్మ దేవత ఆదాయము. 17.96.420.00. రూపాయలు




**లక్కిరెడ్డిపల్లి, ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి :** రాయలసీమలోని అతిపెద్ద జాతరగా పేరుగాంచిన లక్కిరెడ్డిపల్లి మండలంలోని అనంతపురం గ్రామం లో వెలసిన.శ్రీ అనంతపురం గంగమ్మ దేవత జాతర వచ్చినటువంటి భక్తులు వైభవంగా అమ్మవారిని దర్శించుకోవడానికి ఎన్ని కీళ్లలో నిండిపోయిన గంగమ్మ దేవత అమ్మవారి దర్శనం కొరకు భక్తులు లక్షలాది తరలి రావడంతో జాతరలో ఆదాయం అనంతపురము శ్రీ గంగమ్మ దేవత జాతర ఆదాయము (సేవ టికెట్స్. తాత్కలిక బట్ట హుండీ ద్వారా) 17.96.420.00.లు వచ్చింది అని ఇ.ఓ. కె శ్రీనివాసులు తెలిపారు.గత సంవత్సరము కంటే =ం. 5.61.358.00.లు అధికముగా ఆదాయము వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆలయ చైర్మన్ సోడా వెంకటేశ్వర్లు ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు

## శెట్టిపల్లి శ్రావణి కు ఐఏఆర్ఐలో డాక్టరేట్ పట్టా



**రామాపురం ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి :** రామాపురం మండలం బండపల్లి గ్రామానికి చెందిన శెట్టిపల్లి శ్రావణి, ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (ఐఎఆర్ఐ) నుంచి డాక్టరేట్ పట్టా సాధించారు. "దక్షిణ భారతదేశ గ్రామీణ కూలీల పోషక స్థితిపై విశ్లేషణాత్మక పరిశోధన" అంశంపై చేసిన పరిశోధనకు గాను ఆమెకు ఈ డాక్టరేట్ లభించింది.ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన స్నాతకోత్సవ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చేతుల మీదుగా ఆమెకు డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు.శెట్టిపల్లి శ్రావణి గతంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో గోల్డ్ మెడల్ సాధించడం విశేషం ఆమె స్వగ్రామం అన్నమయ్య జిల్లా రామాపురం మండలం బండపల్లి గ్రామం ఆమె తండ్రి వెంకటకృష్ణారెడ్డి లక్కిరెడ్డిపల్లిలోని వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా పనిచేస్తున్నారు.తల్లి వేదవతి గృహిణి.ఈ సందర్భంగా శెట్టిపల్లి శ్రావణి మాట్లాడుతూ., వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పద్ధతులు, శాస్త్రీయ ఆవిష్కరణలను రైతులకు చేరవేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామీణాభివృద్ధితో పాటు రైతుల జీవన ప్రమాణాల మెరుగుదలకు తన పరిశోధనలు దోహదపడతాయని ఆమె తెలిపారు.

## అనారోగ్యంతో ఉన్న టీడీపీ నాయకులు ను పరామర్శించిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**రామాపురం ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి** : రాయచోటి నియోజకవర్గంలోని రామాపురం మండలం, చిట్లూరు గ్రామం ఏకిలిపల్లెలో నివాసం ఉంటున్న చింతపిచ్చల రామకృష్ణ గౌడ్ మరియు కదిరి నరసింహులు అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న వెంటనే డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు వారిని పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందేలా అవసరమైన సూచనలు చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో రామాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాలివీటి సురేందర్ రెడ్డి, మారిపూరి చెన్నకృష్ణారెడ్డి, గాలివీటి లక్ష్మిరెడ్డి, పుల్లగూర ప్రభాకర్, కదిరి పెద్ద నరసింహులు, కదిరి రవి, చింతపిచ్చల సురేష్, పాపయ్య, గణేష్, ఐటీడీపీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే గుండంపాడు లో శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి 11 వ వార్షికోత్సవం .



**శిరివెళ్ళ ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి న్యూస్ :** శిరివెళ్ల మండల పరిధిలోని గుండంపాడు గ్రామంలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 20 వ తేది శుక్రవారం నాడు 11వ వార్షికోత్సవం అత్యంత ఆధ్యాత్మిక వైభవంగా జరగనున్నదని గ్రామస్తులు తెలియజేశారు. 11వ వార్షికోత్సవం సందర్భంగా మూల విరాట్ కు ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకం కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. మధ్యాహ్నం హాజరైన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ వార్షికోత్సవం సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ముగ్గుల పోటీలలో ప్రతిభ చాటుకున్న మహిళలకు ప్రథమ బహుమతి కింద 3016 రూపాయలు ద్వితీయ బహుమతి కింద 1500 రూపాయలు అందజేయడం జరుగుతుందని అన్నారు. సాయంత్రం గ్రామ ఉత్సవం సందర్భంగా గొప్ప కళాకారులచే కోలాట నృత్య ప్రదర్శన కార్యక్రమాలు ఉంటాయని గుండంపాడు గ్రామ ప్రజలు తెలియజేశారు.

## ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ పనులను త్వరగతిన పూర్తిచేయాలి

- మార్చి 4 వ తేదీలోగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి
- పలు పనుల అభివృద్ధి పై సమీక్ష
- ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కొనసాగుతున్న పనులను మార్చి 31 తేదీ లోగా పూర్తి చేయాలని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు ఆదేశించారు. పొందూరు.మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ పనులపై , ఈ.ఎఫ్.ఎస్ సర్వే , డోర్ టు డోర్ , ఈ కైవైసీ ,బహిరంగ ప్రదేశాలలో మల , మూత్ర విసర్జన (ఓ.టి.ఎఫ్) తదితర అంశాలపై ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 31 వ తేదీతో వికసిత భారత్ పథకం అమలులోకి రానున్నదని , ఈ మేరకు ఉపాధి హామీ పథకంలో ఉన్న శరవేగంగా పూర్తిచేయాలన్నారు. పూర్తి చేసిన బిల్లు లను అప్లోడ్ చేయాలని తెలిపాయి.వీటితోపాటు ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా మార్చి నాల్గవ తేదీ నాటికి నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం మండలంలో జరుగుతున్న అన్ని పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ దుంపల అప్పన్న,ఏ.పి. ఓ పైల శ్రీనివాస్ రావు, పి.ఆర్ ఏ.ఈ దయా సాగర్,ఎం.ఈ.ఓ 2 పట్నాన రాజారావు , సీనియర్ అసిస్టెంట్ జనక చక్రవర్తి,పాల్గొన్నారు.

## వృత్తిలో భాధ్యత - సామాజిక సేవలో ముందంజ.

పాఠశాల అభివృద్ధికై విరాళాన్ని అందించిన దంపతులు.

తమ వంతుగా 41,116/- అందించిన మాకొడికి గ్రామ దంపతులు రాజన్న సునీలా.




**కళ్యాణదుర్గం డివిజన్ ఇంఛార్జి : ఫిబ్రవరి 19,(ప్రజా జ్యోతి).** శెట్టూరు మండలం మాకొడికి గ్రామ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్న స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే సురేంద్ర బాబు పిలుపు మేరకు మాకొడికి గ్రామంలో గొప్ప స్పందనను తెచ్చింది.ఆయన పిలుపుతో స్ఫూర్తి పొందిన గ్రామానికి చెందిన కురుబ రాజన్న,సునీలా దంపతులు పాఠశాల అభివృద్ధి నిధి కోసం తమ వంతు సాయంగా ముందుకొచ్చి రూ.41,116/- రూపాయల భారీ విరాళాన్ని ప్రకటించి తమ సేవా నిరతిని ఛాటుకున్నారు.వృత్తిలో బాధ్యత మరియు సామాజిక సేవలో ముందుకు వెళ్తూ,?రాజన్న గారు ఒక ప్రైవేట్ ఫర్టిలైజర్ కంపెనీలో విధులు నిర్వహిస్తుండగా,ఆయన భార్య సునీలా గారు కైరేవు సచివాలయంలో ఎఎన్ఎం గా ప్రజలకు సేవలు అందిస్తున్నారు.తమ కష్టార్జితం నుండి కొంత భాగాన్ని సమాజ శ్రేయస్సు కోసం,ముఖ్యంగా విద్యార్థుల చదువు కోసం కేటాయించడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.కానీ వారు కుటుంబ సభ్యుల అండదండలతో ?కేవలం తమ నిర్ణయం మాత్రమే కాకుండా,రాజన్న గారి తల్లిదండ్రుల సహకారం మరియు ప్రోత్సాహంతో ఈ విరాళాన్ని ప్రకటించడం విశేషం.పెద్దల ఆశీస్సులు,యువత ఆలోచనలు కలిస్తే గ్రామాభివృద్ధి ఎలా సాధ్యమవుతుందో ఈ కుటుంబం నిరూపించింది.ఎమ్మెల్యే సురేంద్ర బాబు పిలుపుతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ శక్తి మేరకు తోడ్పడాలి.ఎమ్మెల్యే గారి పిలుపుతో మా వంతు చిన్న సాయం చేయడం సంతోషంగా ఉందని దంపతులు వివరించారు.దాతలు కురుబ రాజన్న,సునీలా దంపతులు ?పాఠశాల అభివృద్ధికి నడుం బిగించిన ఈ దంపతులను గ్రామ పెద్దలు,పాఠశాల సిబ్బంది మరియు గ్రామ ప్రజలు సాదరంగా అభినందించడం జరిగింది.

## కొబ్బరి చెట్టు నుండి జారిపడి వ్యక్తి మృతి

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**కొబ్బరి చెట్టు నుండి జారిపడి వ్యక్తి మృతిచెందిన ఘటన పొందూరు మండలం లోలుగు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే లోలుగు గ్రామానికి చెందిన లొట్టి నిలప్పడు (50 వయస్సు ) బుధవారం నాడు మధ్యాహ్న సమయంలో కొబ్బరి బొండాలు తీయుటకు వెళ్లి చెట్టు ఎక్కి జారి పడిపోడటంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు స్తానిక ఎస్. ఐ సత్యన్నారాయణ కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ కు తరలించారు.

## గోకవరం బస్టాండ్ సమీపంలో మద్యం దుకాణాలు వద్దు.. CI కి వినతి



**ఫిబ్రవరి 19:: గోకవరం, ప్రజాజ్యోతి రిపోర్టర్ ::**శ్రీహరిమణికంఠ గోకవరం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని మద్యం దుకాణాల వల్ల మహిళలు, విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో మద్యం షాపుల వల్ల భయభ్రాంతులకు గురవుతున్నామని పేర్కొంటూ గురువారం కోరుకొండ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస బాలాజీకి వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించి ఆ దుకాణాలను అక్కడ నుంచి తొలగించాలని స్థానికులు డిమాండ్ చేశారు

## గోకవరం: వీఆర్వోల సమస్యలు పరిష్కరించాలని MROకు వినతి.



**ఫిబ్రవరి 19:: గోకవరం మండలం, ప్రజా జ్యోతి, రిపోర్టర్ :: శ్రీహరిమణికంఠ.**
తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని 14 గ్రామాల వీఆర్వోలు గురువారం వీ=ూ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈ నెల 16 నుంచి 19 వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ తెలిపారు. ప్రధానంగా వీఆర్వోలపై పెరుగుతున్న పని భారాన్ని తగ్గించాలని, పెండింగ్లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు.

## చింతకొమ్మదిన్నె మండలంలో శ్రీ గంగమ్మ తల్లి జాతర వైభవం



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి ఫిబ్రవరి 19 :** చింతకొమ్మదిన్నె మండలంలోని కొత్తపేట గ్రామంలో వెలసిన శ్రీ గంగమ్మ తల్లి ఆలయం జాతర అత్యంత వైభవంగా నిర్వహిం చబడింది. ఈ జాతర సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని తమ కోరికలు నెరవేరాలని ప్రార్థనలు చేశారు. గ్రామం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.జాతరకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. భక్తుల సౌకర్యార్థం సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో శీతల పానీయాలు, మజ్జిగ మరియు వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాగ మల్లారెడ్డి, గంగా శశిధర్, డాక్టర్ రెడ్డి శేఖర్ రెడ్డి, ప్రసాద్, జయరాం రెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

## ప్రేమాలయం ఆశ్రమానికికుర్చీలు పంపిణీ



**రామాపురం ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి :** రామాపురం మండలం బండపల్లి ప్రేమలయం ఆశ్రమం నందు లింగుట్ల చెన్నయ్య నాయుడులింగుట్ల సుధా రాణి గార్ల కుమార్తె లింగుట్ల లేఖశ్రీ పుట్టిన రోజు సందర్భంగా వారి తల్లి తండ్రుల ఆర్థిక సహాయంతో వృద్ధుల కోసం 8 కుర్చీలను ఆశ్రమం నిర్వాహకులు సుబ్బయ్య గారికి అందజేయడం జరిగిందని సమాజ సేవకులు చాన్ బాషా మాట్లాడుతూ ఆశ్రమం నిర్వాహకులు సుబ్బయ్య గారు వృద్ధుల కోసం కుర్చీల కొరత ఉందని దాతల సహాయంతో అందజేయాలనీ తెలుపగా లింగుట్ల చెన్నయ్య నాయుడు లింగుట్ల సుధా రాణి గార్ల ఆర్థిక సహాయం తో పంపిణీ చెయ్యడం జరిగిందని తెలిపారు అనంతరం సుబ్బయ్య గారు మాట్లాడుతూ మా ఆశ్రమములో వృద్ధుల కోసం కుర్చీలను అడిగిన వెంటనే ఇచ్చిన దాతలకు మా ఆశ్రమం మేనేజ్మెంట్ తరపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమములో కుటుంబ సభ్యులు గజేంద్ర నాయుడు, శ్రీనివాసులు నాయుడు,ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

# అవినీతి నిరూపించకపోతే మీ కాళ్లు పట్టుకుని క్షమాపణ అడుగుతా

-నిరూపిస్తే మీరు దోచిన డబ్బు ప్రభుత్వానికి కడతారా
-నేను సిద్ధం మీరు సిద్ధమా
-జ్యోతుల నెహ్రూ,నవీన్ లకు సవాల్ విసిరిన పాఠంశెట్టి సూర్యచంద్ర




**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** నియోజకవర్గంలో మీరు చేసిన అవినీతి నిరూపించకపోతే మీ కాళ్లు పట్టుకుని క్షమాపణ అడుగుతాను,నిరూపిస్తే మీరు దోసిన డబ్బు ప్రభుత్వానికి కడతారా అని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ లకు నేను సిద్ధం మీరు సిద్ధమా అని జగ్గంపేట నియోజకవర్గం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాఠంశెట్టి సూర్యచంద్ర సవాల్ విసిరారు.గురువారం కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పాఠంశెట్టి సూర్యచంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జగ్గంపేటలో ఎన్నికల ప్రచార సభలో జగ్గంపేట నియోజకవర్గంలో విపరీతమైన మట్టి ఇసుక తోలకాలు జరిగాయని,అవినీతి అనకొండలుగా మారి ప్రజాధనం దోచుకు తిన్నారని చెప్పడం జరిగిందన్నారు. అవినీతిపై ప్రశ్నించాలని,భయపడకుండా ధైర్యంగా అవినీతి చేసే వారిపై పోరాడి చేసిన అవినీతిని అందరికీ తెలిసే విధంగా ప్రజలందరూ తమ గళం వినిపించాలని తెలిపిన వీడియోని చూపిస్తూ నాటి ప్రభుత్వానికి,నేటి ప్రభుత్వానికి తేడా ఎక్కడ అని జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ లను సూర్యచంద్ర ప్రశ్నించారు.ఈ రెండు సంవత్సరాల్లోనూ జగ్గంపేట నియోజకవర్గంలో మట్టి,ఇసుక అక్రమ రవాణాలో 200 కోట్లు పైనే అవినీతి జరిగిందని నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని,నిరూపించలేకపోతే జగ్గంపేట నడిబొడ్డున మీరు ఏర్పాటు చేసిన సమావేశంలో నేను మీ కాళ్లు పట్టుకొని క్షమాపణ చెప్పి రాజకీయాల నుండి తప్పుకుంటానని, మీరు చేసిన అవినీతి నిరూపించినట్లయితే మీరు దోచుకున్న ప్రజాధనాన్ని ప్రభుత్వానికి తిరిగి చెల్లించాలని పాటంశెట్టి సూర్యచంద్ర అన్నారు.రెవెన్యూ మైనింగ్ డిపార్ట్మెంట్ లతో మామిడాడ, కృష్ణవరం, గండేపల్లి, మురారి, నాయకంపల్లి, ఎన్ టి రాజాపురం, రంపయర్రంపాలెం, వీరలంకపల్లి ,బావాజీపేట, సూదికొండ, వేలంక ఇంకా అనేక గ్రామాలలో మట్టి, ఇసుక ఓవర్ లోడ్ లారీలు ప్రభుత్వ టోల్గేట్ లోకి వెళ్లకుండా బూరుగుపూడి కృష్ణవరం మధ్యలో పోలవరం, పుష్కర కాలువలనుండి రాత్రి పగలు తోలుతున్న మీ పర్సనల్ టోల్గేట్ ఆదాయం, ఏలేరులో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న గ్రామాలలో ఇసుక తీసిన అన్ని ప్రాంతాలను స్వయంగా చూపించి అవినీతి నిరూపించడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు. టైము డేటు ప్లేస్ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ,జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ నిర్ణయించుకుని తెలియచేయాలని పాటంశెట్టి సూర్యచంద్ర మీడియా ద్వారా కోరారు.

## త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి.

స్వేచ్ఛాయుతంగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా తగిన ప్రణాళికలు రూపొందించాలి
మహిళా భద్రత, గంజా నిర్మూలనకు, రోడ్డు భద్రతకు అత్యధిక ప్రాధాన్యత
ప్రొద్దుటూరు సబ్ డివిజన్ నేర సమీక్షా సమావేశంలో పోలీస్ అధికారులకు జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ దిశా నిర్దేశం




**ఫిబ్రవరి 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** మహిళా భద్రత కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఈవ్ టీజింగ్, మహిళలు, చిన్నారులపై నేరాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాధ్ ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రొద్దుటూరు సబ్ డివిజన్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు వీలుగా ఇప్పటినుండే తగిన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాధ్ ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు వీలుగా రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లు, గతంలో ఎన్నికల నేరాలకు పాల్పడినవారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తీవ్రమైన నేరాలు, దొంగత నాల కేసులను సమీక్షించి దర్యాప్తు త్వరితగతిన జరిగేలా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. చోరీలు జరగకుండా గస్తీ పెంచాలని, చోరీ కేసుల్లో సొత్తును రికవరీ చేయాలని ఆదేశిం చారు. గంజాయి, డ్రగ్స్ పై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ఉక్కుపాదం మోపాలన్నారు .రోడ్డు భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్.పి సూచించారు. ఓవర్ స్పీడింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేసే వారిపై ఎం.వి యాక్ట్ మేరకు కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ కు అంతరాయం కలిగేలా రోడ్లపై అడ్డంగా వాహనాలు నిలిపి ఉంచితే సీజ్ చేసి స్టేషన్ కు తరలించాలని, జరిమానా విధించాలని ఆదేశించారు. సోషల్ మీడియా లో మహిళలు, బాలికలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత గడువులోగా, చట్ట పరిధిలో పరిష్కారం అయ్యేలా చూడాలని సూచించారు. ఫిర్యాదు దారుల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు, ఆలయాలు, మసీదులు, చర్చిలలో ఏ.పి పబ్లిక్ సేఫ్టీ మెజర్స్ యాక్ట్ మేరకు సిసిటివి కెమెరాలు అమర్చుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత కమిటీ సభ్యులతో మాట్లాడి త్వరితగతిన అమర్చుకునేలా చూడాలన్నారు. నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, ప్రొద్దుటూరు ఎ.ఎస్.పి విబు కృష్ణ ఐ.పి.ఎస్, ప్రొద్దుటూరు సబ్ డివిజన్ లోని సి.ఐ లు, ఎస్.ఐ లు, పాల్గొన్నారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు







**రాయచోటి ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ఏడు రోజుల నిడివిగల కార్యక్రమంలో వివి ధ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ మాట్లాడుతూ స్పెషల్ క్యాంప్ కార్యక్రమాన్ని చిన్నమండెం మండలం వండాడి గ్రామం సచివాలయం పరిసరాలను ఎన్ఎస్ఎస్ విభాగపు విద్యార్థిని విద్యార్థులు శుభ్రపరిచారు. కదిరి వాళ్ళ పల్లె నందు మెడికల్ క్యాంప్ ఏర్పాటుచేసి వృద్ధులకు మందులను పంపిణీ చేశారు. ప్రైమరీ స్కూల్ నందు పరిసరాలను శుభ్రపరిచి మొక్కలను నాటి పిల్లలకు,ప్లేట్లు గ్లాసులు, పుస్తకాలను పంపిణీ చేశారు. స్కూలు నందు విద్యనభ్యసిస్తున్న కే పల్లవి అనే విద్యార్థినికి, దాతలు మరియు రాయచోటి లైన్స్ క్లబ్ వారి సౌజన్యంతో బట్టలు, చెప్పులు, కాస్మోటిక్స్ ఉచితంగా పంపిణీ చేశారు. మల్లూరు గ్రామం నందు మల్లూరు అమ్మ గుడి పరిసరాల యందు స్వచ్ఛభారత్ నిర్వహించి శుభ్రపరిచారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వెంకటరమణ మాట్లాడుతూ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు పల్లె ప్రాంతాల యందు నిర్వహించి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగపు అధికారి కె రెడ్డయ్య మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గుత్తిలో మెయిన్ రోడ్ లో కంకర, ఇసుక తోలిన తీసివేయడం మరచిన కాంట్రాక్టర్లు

ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు



**గుత్తి ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి న్యూస్ :** అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ సర్కిల్ నుండి ఆర్టీసీ బస్టాండ్ పోవు మెయిన్ రోడ్ లో కంకర ఇసక తోలి ఇప్పటికి వారం రోజులు అవుతున్న కంకర ఇసకను తీసివేయకుండా కాంట్రాక్టర్లు అలాగే వదిలేయడంతో బైకులకు ఆటోలకు చాలా ఇబ్బందికరంగా మారింది కొంతమంది బైక్ ప్రయాణికులకు బైకులు స్లిప్పయి కిందపడిన సందర్భాలు చాలా ఉన్నాయి ఈ మధ్యకాలంలో కావున ఉన్నతాధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకుని మెయిన్ రోడ్ లో పని జరుగుతున్న కారణంగా ఈరోజు పని అయిపోతే ఆరోజు వాటిని తీసి వేసే విధంగా చూడాలని ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ఉండాలని స్థానిక ప్రజలు మరియు ప్రయాణికులు కోరుతున్నారు

